PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు

8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 166 | 20 ఆదివారం సెప్టెంబర్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

## కరవులో రైతాంగం.. దోపిడీలో కూటమి ప్రభుత్వం: పేర్ని నాని



తప్పుడు హామీలతో ప్రజలను నమ్మించి కూటమి అధికారంలోకి వచ్చిందంటూ పేర్ని నాని ధ్వజం సూపర్ సిక్స్ హామీలు ప్రకటనలకే పరిమితం అయ్యాయని విమర్శ ప్రజల నుంచి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరిక అధికార పీఠం ఎక్కేందుకు ఊహాజనిత హామీలతో ప్రజలను నమ్మించి, అధికారంలోకి వచ్చాక ఆ హామీలను పూర్తిగా పక్కనబెట్టేసిందని కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నాయకుడు పేర్ని నాని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా సాగునీరు అందక, సరైన ప్రణాళికలు లేక కరవు కోరల్లో చిక్కుకుని రైతాంగం అల్లాడిపోతుంటే... కూటమి నాయ కులు మాత్రం పాలనను గాలికి వదిలేసి రాష్ట్రాన్ని దోచుకోవడంలో నిమగ్నమయ్యారని ధ్వజ మెత్తారు.గతంలో జగన్ అందించిన పారదర్శక సంక్షేమ పథకాల కంటే మిన్నగా పథకాలు ఇస్తామంటూ ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలు ఇప్పుడు ప్రకటనలకే పరిమితమయ్యాయని విమ ర్శించారు. ప్రభుత్వ అశాస్త్రీయ విధానాలు, మోసపూరిత వైఖరిపై నియోజకవర్గాల వారీగా ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని, ఇప్పటికే పలు ప్రాంతాల్లో బాధితులు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలుపుతున్నారని గుర్తుచేశారు. ఈ ప్రజాగ్రహం నుంచి తప్పించుకునేందుకే కూటమి నాయకత్వం ప్రతిరోజూ కొత్త నాటకాలకు తెరలేపుతోందని, ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే రాబోయే రోజుల్లో ప్రజల నుంచి కూటమి ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని పేర్ని నాని హెచ్చరించారు.

# నా జీవితం ధన్యమైంది...

### ప్రాణం ఉన్నంతవరకు ఈ క్షణాన్ని గుర్తుపెట్టుకుంటాను: విశాఖలో చంద్రబాబు ఎమోషనల్

- విశాఖలో 28,445 కుటుంబాలకు ఇళ్ల పట్టాల పంపిణీ
- మీ ఇంటిపై సర్వ హక్కులు మీవేనని సీఎం చంద్రబాబు భరోసా
- విశాఖను విశ్వనగరంగా తీర్చిదిద్దుతామని భారీ ప్రకటన
- గోదావరి జలాలతో నగర నీటి కష్టాలు శాశ్వతంగా తీరుస్తామని హామీ
- గత ప్రభుత్వ పాలనలో భూ కబ్జాలు, కూల్చివేతలపై తీవ్ర విమర్శలు



విశాఖ నగరంలోని వేలాది పేద కుటుంబాల దశాబ్దాల కల నెరవేరింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమం ద్వారా 28,445 కుటుంబాలకు వారు నివసిస్తున్న ఇళ్లపై సర్వ హక్కులు కల్పిస్తూ పట్టాలు పంపిణీ చేశారు. శనివారం విశాఖలో జరిగిన సభలో ఆయన లబ్ధిదారులకు కన్వీనియన్స్ డీడ్స్ అందజేశారు. ఈ నిర్ణయంతో వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపామని అన్నారు. వేలాది కుటుంబాల దశాబ్దాల కల సాకారమైన వేళ వారి ముఖాల్లో వెల్లివిరిసిన ఆనందాన్ని చూసి, "మీ ముఖాల్లో ఈ ఆనందం చూస్తే నా జీవితం ధన్యమైంది. నా ప్రాణం ఉన్నంతవరకు ఈ క్షణాన్ని గుర్తుపెట్టుకుంటాను" అంటూ చంద్రబాబు భావోద్వేగంతో ప్రసంగించారు. ఇది కేవలం పట్టాల పంపిణీ కాదని, పేద ప్రజల ఆత్మగౌరవానికి, వారి పిల్లల భవిష్యత్తుకు చేస్తున్న పట్టాభిషేకం అని ఆయన అభివర్ణించారు.దశాబ్దాల నిరీక్షణకు తెర.. సర్వ హక్కులు మీవే! "కూడు, గూడు, గుడ్డ అనేది మా విధానం. 40 ఏళ్ల క్రితమే ఎన్టీఆర్ పేదలకు పక్కా ఇళ్లు ఇవ్వాలని సంకల్పిస్తే, అదే స్ఫూర్తితో మేము పనిచేస్తున్నాం" అని చంద్రబాబు గుర్తుచేశారు. ...మిగతా 2 లో...

## భారత యువత సత్తాకు స్టార్టప్‌లే నిదర్శనం

- 20వ రోజ్‌గార్ మేళాలో 51,000 మందికి పైగా నియామక పత్రాల పంపిణీ
- భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా అవతరణ
- చిన్న నగరాల్లోనూ స్టార్టప్‌లు వస్తుండటం శుభపరిణామం అన్న ప్రధాని
- రూ. లక్ష కోట్లతో ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన ప్రారంభం
- కొత్తగా చేరిన ఉద్యోగులకు నిరంతర అభ్యాసంపై ప్రధాని మోదీ సూచన



దేశ యువత సామర్థ్యానికి, వారి సత్తాకు దేశంలోని స్టార్టప్ పర్యావరణ వ్యవస్థే ఒక గొప్ప ఉదాహరణ అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఒకప్పుడు కేవలం పెద్ద నగరాలకే పరిమితమైన స్టార్టప్‌ల కథ ఇప్పుడు చిన్న పట్టణాలకు, నగరాలకు కూడా విస్తరించిందని ఆయన పేర్కొన్నారు. 20వ రోజ్‌గార్ మేళా సందర్భంగా శనివారం ఆయన వివిధ ప్రభుత్వ సంస్థలకు కొత్తగా ఎంపికైన యువతను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల నుంచి 51,000 మందికి పైగా యువతకు నియామక పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. "భారతదేశం నేడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా నిలిచింది. గుర్తించబడిన స్టార్టప్‌లలో దాదాపు సగం టైర్-2, టైర్-3 నగరాల్లోనే ఉన్నాయి. ఇది భారతదేశ నూతన ఆర్థిక వ్యవస్థలో గ్రామాలు, పట్టణాలు, చిన్న నగరాల నుంచి వచ్చిన యువత కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని చూపిస్తోంది" అని వివరించారు. చిన్న పట్టణాలకు చెందిన యువత తమ సొంత ఆలోచనలతో కొత్త కంపెనీలను స్థాపిస్తూ, తమతో పాటు ఇతర యువతకు ఉపాధి అవకాశాలను సృష్టిస్తున్నారని ప్రశంసించారు. ప్రభుత్వ రంగంతో పాటు ప్రైవేటు రంగంలోనూ ఉపాధి అవకాశాలను వేగంగా విస్తరించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మోదీ స్పష్టం చేశారు.

## కర్ణాటక పర్యటనలో అమిత్ షాకు అస్వస్థత...



- హుబ్బళ్లి పర్యటనలో అస్వస్థతకు గురైన అమిత్ షా
- మెడికల్ కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి గైర్హాజరు
- వైద్యుల సూచన మేరకు హోటల్‌లోనే విశ్రాంతి
- ఆయన స్థానంలో పాల్గొన్న కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి

కర్ణాటక పర్యటనలో ఉన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా శనివారం అస్వస్థతకు గురయ్యారు. దీంతో హుబ్బళ్లిలో ముందుగా నిర్ణయించిన కార్యక్రమానికి ఆయన హాజరు కాలేకపోయారు. వైద్యులు విశ్రాంతి తీసుకోవాలని సూచించడంతో ఆయన హోటల్‌కే పరిమితమయ్యారు.హుబ్బళ్లిలోని కేఎల్ఈ జగద్గురు గంగాధర్ మహాస్వామిగళు మూరుసవిర్మఠ్ మెడికల్ కాలేజీ నూతన భవనాన్ని, 1,200 పడకల కేఎల్ఈ హాస్పిటల్ అండ్ మెడికల్ రీసెర్చ్ సెంటర్‌ను అమిత్ షా ప్రారంభించాల్సి ఉంది. రూ.700 కోట్ల వ్యయంతో ఈ మెడికల్ కాలేజీ భవనాన్ని నిర్మించారు. ఈ కార్యక్రమం నిమిత్తం షెడ్యూల్ ప్రకారమే శుక్రవారం రాత్రి ఆయన హుబ్బళ్లి చేరుకుని ఒక హోటల్‌లో బస చేశారు.అయితే, శనివారం ఉదయం ఆయన అనారోగ్యానికి గురికావడంతో ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. అమిత్ షా గైర్హాజరీలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, కర్ణాటక వైద్య విద్యా శాఖ మంత్రి శరణ్ ప్రకాశ్ పాటిల్, మాజీ ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అనారోగ్య కారణాల వల్లే అమిత్ షా ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయారని కేఎల్ఈ సొసైటీ ఛైర్మన్ ప్రభాకర్ కోరే స్పష్టం చేశారు.

## పోటీ నుంచి వైదొలగినట్లు ప్రకటన.. గంటల్లోనే మనసు మార్చుకున్న మమతా బెనర్జీ పార్టీ అభ్యర్థి

- రెజీనగర్ ఉపఎన్నిక బరి నుంచి తప్పుకున్న మమత అభ్యర్థి
- కొన్ని గంటలకే నిర్ణయం మార్చుకొని మళ్లీ పోటీ చేస్తున్నట్లు ప్రకటన
- మమత బెనర్జీ పట్టుబట్టడంతోనే వెనక్కి వచ్చిన రబీఉల్ ఆలమ్ చౌదరి
- నందిగ్రామ్‌లోనూ మమత వర్గానికి వరుస ఎదురుదెబ్బలు



...మిగతా 2 లో...

## తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి కలిపారనే విషప్రచారాన్ని ఆపండి: రోజా

- వైసీపీ హయాంలో లడ్డూ కల్తీ వార్తలను ఖండించిన రోజా
- భక్తుల మనోభావాలతో ఆడుకోవద్దని వ్యాఖ్య



జంతువుల కొవ్వు కలిసిందని చంద్రబాబు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శ తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో వాడే నెయ్యి కల్తీపై సాగుతున్న ప్రచారాన్ని ఖండిస్తూ వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా సామాజిక మాధ్యమాల వేదికగా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిం చారు. స్వామివారి ప్రసాదాలు అత్యంత పవిత్రమైనవని... కేవలం రాజ కీయ లబ్ధి పొందాలనే దురుద్దేశంతో కోట్లమంది భక్తుల నమ్మకాలతో, కట్టిపెట్టాలని డిమాండ్ చేశారు.శ్రీవారి బ్రహ్మోత్సవాల వేళ నిజమేంటో స్పష్టంగా బయటపడిందని పేర్కొన్న రోజా... జగన్ హయాంలో కల్తీ జరిగిందంటూ వైసీపీపై చేస్తున్న విషప్రచారానికి స్వస్తి పలకాలన్నారు. జగన్ పాలన పచ్చిపాక్కి పంపినప్పుడు, ఆ నెయ్యి ప్రసాదాల్లో కలవలేదని స్పష్టమవుతున్నా, జంతువుల కొవ్వు కలిసిందంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు అసత్య ప్రచారం చేయడం భక్తుల మనోభావాలను తీవ్రంగా గాయపరచడమేనని రోజా తన పోస్ట్‌లో నిలదీశారు.

## ఇంటర్ బోర్డులో డిజిటలైజేషన్, రిటైర్మెంట్ వయోపరిమితి పెంపు: మంత్రి లోకేశ్ నిర్ణయాలు

- లోకేశ్ నివాసంలో ఇంటర్ బోర్డు పాలకవర్గం సమావేశం
- 1978 నుంచి జారీ చేసిన ఇంటర్ సర్టిఫికెట్లను డిజిటలైజ్ చేయాలని నిర్ణయం
- ఉద్యోగుల రిటైర్మెంట్ వయసు 60 నుంచి 62కి



## స్థానిక ఎన్నికల్లో కూటమిదే విజయం.. 100 శాతం స్ట్రైక్ రేట్ ఖాయం: నాదెండ్ల మనోహర్

- ఎన్ని సీట్లలో పోటీ చేస్తున్నామనేది ముఖ్యం కాదన్న మనోహర్
- కచ్చితంగా విజయం సాధించే స్థానాల్లో పోటీ చేయడమే ముఖ్యమని వ్యాఖ్య
- పవన్ కల్యాణ్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానున్నారని వెల్లడి



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయదుందుభి మోగిస్తుందని, వందకు వంద శాతం స్ట్రైక్ రేట్‌తో విజయాలు సాధిస్తామని ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ ధీమా వ్యక్తం చేశారు. విశాఖ పట్నంలో ఈరోజు పర్యటించిన ఆయన పార్టీ కార్యకర్తలు, నాయకులతో సమా వేశమై మాట్లాడారు. అభ్యర్థుల ఎంపికలో ఏవైనా పొరపాట్లు లేదా సమస్యలు ఎదురైతే వెంటనే పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకు రావాలని సూచిస్తూ, స్థానిక వార్డుల వారీగా బలమైన నాయకత్వాన్ని సిద్ధం చేసుకో వాలని పిలుపునిచ్చారు. ఎన్ని సీట్లలో పోటీ చేస్తున్నామనే సంఖ్య కంటే, గెలిచే బలం ఉన్న స్థానాల్లో నిలబడి కచ్చితమైన విజ యం సాధించడమే ప్రాధాన్యమని స్పష్టం చేశారు. ...మిగతా 2 లో...

# భారత యువత సత్తాకు స్టార్టప్‌లే నిదర్శనం

మొదటిపేజీ తరువాయి

“ఈ లక్ష్యంతోనే సుమారు రూ. 1 లక్ష కోట్లతో ‘ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన’ను ప్రారంభించాం. ఈ పథకం ద్వారా దాదాపు 2 కోట్ల మంది యువత తొలిసారిగా ఉద్యోగ రంగంలోకి ప్రవేశించే అవకాశం లభిస్తుంది. మొదటిసారి ఉద్యోగంలో చేరేవారికి రూ. 15,000 వరకు ప్రోత్సాహకం అందించడంతో పాటు, కొత్త ఉద్యోగాలను సృష్టించే యాజమాన్యాలకు కూడా ప్రోత్సాహకాలు ఉంటాయి” అని తెలిపారు. ప్రభుత్వ వ్యవస్థలో భాగం కాబోతున్న నూతన ఉద్యోగులకు ప్రధాని కీలక సూచనలు చేశారు. “మీరు, మీ తల్లిదండ్రులు ఎదుర్కొన్న ఇబ్బందులు, కష్టాలు దేశంలోని ఏ పౌరుడూ ఎదుర్కోకుండా చూడటమే మీ లక్ష్యం కావాలి. ప్రభుత్వ సేవలో చేరిన వెంటనే ఈ మిషన్‌ను మీరు చేపట్టాలి” అని పిలుపునిచ్చారు. నిరంతరం నేర్చుకోవడం, కొత్త నైపుణ్యాలు, టెక్నాలజీని అందిపుచ్చుకోవడం చాలా ముఖ్యమని ఆయన అన్నారు. ఇందుకోసం ‘మిషన్ కర్మయోగి’ని రూపొందించినట్లు తెలిపారు. ఇప్పటికే 1.70 కోట్ల మంది ప్రభుత్వ ఉద్యోగులు కర్మయోగి’ ప్లాట్‌ఫామ్‌లో చేరారని, కొత్తగా చేరే వారి కోసం ‘కర్మయోగి ప్రారంభ్’ అనే ప్రత్యేక కార్యక్రమాన్ని సిద్ధం చేశామని వివరించారు. మీరు మిమ్మల్ని ఎంతగా మెరుగుపరుచుకుంటే, దేశ పౌరులకు అంత మెరుగైన సేవలు అందించగలరని ప్రధాని పేర్కొన్నారు.

# ఇంటర్ బోర్డులో డిజిటలైజేషన్, రిటైర్మెంట్ వయోపరిమితి పెంపు: మంత్రి లోకేశ్ నిర్ణయాలు

మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ విద్యారంగంలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడమే లక్ష్యంగా వైవిధ్యమైన సంస్కరణలకు తెరలేపారు. ఉండవల్లిలోని తన నివాసంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధ్యక్షతన జరిగిన ఇంటర్ బోర్డు 78వ పాలకవర్గ సమావేశంలో విద్యార్థుల భవిష్యత్తుతో పాటు ఉద్యోగుల సంక్షేమాన్ని పరిగణనలోకి తీసుకుంటూ అనేక కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేశారు. నకిలీ సర్టిఫికెట్ల అక్రమాలకు శాశ్వతంగా ముగింపు పలకాలనే దృఢ సంకల్పంతో 1978 నుంచి జారీ చేసిన ఇంటర్మీడియట్ విద్యార్హత పత్రాలన్నింటినీ సమగ్రంగా డిజిటలైజ్ చేయాలని ప్రతిపాదించారు. భద్రతను మరింత కట్టుదిట్టం చేసేందుకు ఈ రికార్డులను అత్యాధునిక ‘బ్లాక్‌చైన్ టెక్నాలజీ’తో అనుసంధానించనున్నారు. విద్యా పునర్నిర్మాణంతో పాటు ఇంటర్మీడియట్ బోర్డు పరిధిలో పనిచేస్తున్న సిబ్బందికి తీపి కబురు అందిస్తూ వారి పదవీ విరమణ వయోపరిమితిని 60 సంవత్సరాల నుంచి 62 ఏళ్లకు పెంచుతూ తుది తీర్మానం చేశారు. దీనికితోడు పరీక్షల నిర్వహణ ప్రక్రియను వేగవంతం చేసే క్రమంలో ఇన్విజిలేటర్లు, మూల్యాంకనదారుల శ్రమను గుర్తించి వారు అందుకునే భత్యాలను ఏకంగా 25 శాతం వరకు పెంచే ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు. పరీక్షల్లో విద్యార్థుల సౌకర్యార్థం థియరీ సబ్జెక్టులకు 32 పేజీల బుక్‌లెట్లను అందించనున్నారు. మూల్యాంకనంలో ఏమాత్రం అలసత్వం వహించినా లేదా తీవ్రమైన తప్పులకు పాల్పడినా సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని విద్యాశాఖ స్పష్టమైన హెచ్చరికలు జారీ చేసింది.



# నా జీవితం ధన్యమైంది...

మొదటిపేజీ తరువాయి

దశాబ్దాలుగా సొంత కష్టార్జితంతో నిర్మించుకున్న ఇళ్లలో నివసిస్తున్నా, వాటిపై పూర్తి హక్కు లేదనే వేదనతో జీవిస్తున్న లక్షలాది మందికి ఈ పట్టాభిషేకం ద్వారా విముక్తి కల్పించామన్నారు. “నిన్నటి వరకు మీ ఇంటిపై మీకు హక్కు లేదు. కానీ ఈరోజు నుంచి మీ ఇంటి మీద సర్వ హక్కులు మీవే. ఇకపై అనుమానం లేదు, వివాదం లేదు, భయం లేదు. తిరుగులేని హక్కు మాత్రమే ఉంటుంది” అని ఆయన భరోసా ఇచ్చారు. విశాఖ నగర పరిధిలోని గాజువాక, పెందుర్తి, భీమిలి, గోపాలపట్నం సహా 111 మండలాల్లోని 399 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న 19.33 లక్షల చదరపు గజాల భూమిని క్రమబద్ధీకరించి, రూ. 8,874 కోట్ల రిజిస్ట్రేషన్ విలువైన ఆస్తిని ప్రజలకు అప్పగించామని తెలిపారు. “నిన్నటి వరకు అప్పు కావాలంటే గ్యారెంటీ లేని మీరు, ఈరోజు ఈ ప్రభుత్వం ఇచ్చిన పట్టాతో ఏ బ్యాంకులోనైనా స్వేచ్ఛగా రుణం పొందవచ్చు” అని ఆయన స్పష్టం చేశారు. మిగిలిన వారికీ త్వరలోనే పట్టాలు.. అధికారులకు ఆదేశాలు ఈ కార్యక్రమంతోనే ఆగమని, వివిధ కారణాలతో ఆగిపోయిన మరో 35 కాలనీల్లోని 10,000 కుటుంబాలకు, వివాదాల్లో ఉన్న పంచగ్రామాల పరిధిలోని 12,149 మందికి కూడా త్వరలోనే పట్టాలు అందించి శాశ్వత హక్కులు కల్పిస్తామని చంద్రబాబు సభాముఖంగా హామీ ఇచ్చారు. “దేవాలయ భూముల వివాదాలను కోర్టుల ద్వారా పరిష్కరించి, వీలైనంత తొందరగా మీ అందరికీ న్యాయం చేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది” అని ఆయన కలెక్టర్‌కు వేదిక నుంచే ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న ప్రతి పేదవాడికీ హక్కు పత్రాలు అందించి, వారి ఆత్మగౌరవాన్ని కాపాడటమే తమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. దాన్ని నిర్వహించాలంటే ఏనుగును మేపినట్టే! గత ఐదేళ్ల పాలనపై చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. “గత ఐదేళ్లు ఒక పీడకల. రూ.10 లక్షల కోట్ల అప్పులు, ఎక్కడ చూసినా కుంభకోణాలు, భూకబ్జాలు, కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారు. ప్రశాంతమైన ఉత్తరాంధ్రలో అలజడి సృష్టించారు. శుక్రవారం వచ్చిందంటే ఏ ఇంటిని కూలుస్తారో తెలియని భయానక వాతావరణం ఉండేది” అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. “విశాఖను రాజధాని చేస్తామంటూనే, రుషికొండపై ఋషులు తపస్సు చేసిన చోట ప్యాలెస్‌లు కట్టుకున్నారు. ఆ ప్యాలెస్‌ను ఏం చేయాలో కూడా అర్థం కాని దుస్థితిలో మేమున్నాం. దాన్ని నిర్వహించాలంటే ఏనుగును మేపినంత ఖర్చు అవుతుంది” అని ఎద్దేవా చేశారు. “నాడు కబ్జాలు, కూల్చివేతలు ఉంటే.. నేడు హక్కులు, భరోసా ఇస్తున్నాం. విధ్వంసం నుంచి వికాసం వైపు, భయం నుంచి భరోసా వైపు, నిరాశ నుంచి కొత్త ఆశల వైపు రాష్ట్రాన్ని నడిపిస్తున్నాం” అని ఆయన ఉద్ఘాటించారు. విశాఖ ఇక విశ్వనగరం.. నీటి సమస్యకు ఎన్డీయే గ్యారెంటీ! విశాఖపట్నం భవిష్యత్తుపై చంద్రబాబు స్పష్టమైన దార్శనికతను ఆవిష్కరించారు. “రాబోయే రోజుల్లో విశాఖ ఒక విశ్వనగరంగా మారబోతోంది. ఇది ఇక అన్‌స్టాపబుల్. గూగుల్, రిలయన్స్ డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులతో పాటు అనేక ఐటీ పరిశ్రమలు వస్తున్నాయి. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఒక గేమ్ ఛేంజర్‌గా మారనుంది” అని ఆయన ప్రకటించారు. విశాఖ నీటి సమస్యపై కొందరు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొడుతూ, “ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తగ్గినా, ముందుచూపుతో మేము పూర్తి చేసిన పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి నీళ్లు తెచ్చాం. ఇప్పుడు అదే కాలువను విశాఖ వరకు పొడిగించి, గోదావరి జలాలతో నగర దాహార్తిని శాశ్వతంగా తీర్చే బాధ్యత మా ఎన్డీయే ప్రభుత్వానిది. భవిష్యత్తులో విశాఖకు నీటి కొరత ఉండదు, ఇది మా గ్యారెంటీ” అని చంద్రబాబు గట్టిగా హామీ ఇచ్చారు. అభివృద్ధికి అండగా నిలవండి.. 2047 లక్ష్యం మనదే! పరిశ్రమలు తెచ్చి అవకాశాలు కల్పించడం తమ బాధ్యత అని, వాటిని అందిపుచ్చుకుని యువత ఎదగాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. “విశాఖ ఉక్కును కాపాడింది ఎన్డీయే ప్రభుత్వం. రైల్వే జోన్‌ను రియాలిటీగా మార్చింది మేము. పేదరికం లేని సమాజం, ఆర్థిక అసమానతలు తగ్గడమే మా లక్ష్యం” అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటిని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ‘స్వచ్ఛాంధ్ర’లో భాగస్వాములు కావాలని కోరారు. “2047 నాటికి ‘వికసిత భారత్’తో దేశం ప్రపంచంలో నంబర్ వన్ అవుతుంది. అదే సమయంలో ‘స్వర్ణాంధ్ర 2047’ లక్ష్యంతో మన రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలుపుతాం. ప్రపంచంలోనే తెలుగు జాతిని అత్యంత శక్తివంతమైన జాతిగా తీర్చిదిద్దే బాధ్యత మనందరిదీ” అని పిలుపునిస్తూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, నారాయణ, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పోటీ నుంచి వైదొలగినట్లు ప్రకటన.. గంటల్లోనే మనసు మార్చుకున్న మమతా బెనర్జీ పార్టీ అభ్యర్థి

మొదటిపేజీ తరువాయి

పశ్చిమ బెంగాల్ ఉప ఎన్నికల రాజకీయాలు నాటకీయ పరిణామాలతో ఒక్కసారిగా వేడెక్కాయి. శనివారం ఉదయం మమత బెనర్జీకి షాకిస్తూ పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించిన రెజీనగర్ అభ్యర్థి రబీఉల్ ఆలమ్ చౌదరి, కొన్ని గంటల వ్యవధిలోనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారు. మమత బెనర్జీ స్వయంగా చొరవ చూపి పట్టుబట్టడంతో ఆయన తిరిగి పోటీలో నిలిచేందుకు అంగీకరించారు. శనివారం ఉదయం, రాష్ట్ర యంత్రాంగం తమ పార్టీ కార్యకర్తలను వేధిస్తోందని, తమకు అధికారిక పార్టీ గుర్తును కేటాయించలేదని ఆరోపిస్తూ రబీఉల్ ఆలమ్ చౌదరి ఉప ఎన్నిక బరి నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ఈ పరిణామం మమత వర్గంలో తీవ్ర గందరగోళానికి దారితీసింది. అయితే, వెంటనే రంగంలోకి దిగిన మమత బెనర్జీ ఇతర సీనియర్ నాయకులతో కలిసి ఆయనతో చర్చలు జరిపారు. పార్టీ అధిష్ఠానం ఒత్తిడితో తన మనసు మార్చుకున్న రబీఉల్, తాను పోటీలో కొనసాగుతున్నట్లు మధ్యాహ్నం స్పష్టం చేశారు. అక్టోబర్ 6న రెజీనగర్‌తో పాటు నందిగ్రామ్‌లోనూ ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే నందిగ్రామ్‌లో మమత వర్గం అభ్యర్థిగా ప్రకటించిన సంచితా ప్రధాన్ డే, ముఖ్యమంత్రి సువేందు అధికారిని కలిసిన అనంతరం తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. దీంతో అక్కడ కాంగ్రెస్ అభ్యర్థికి మమత మద్దతు ప్రకటించగా, ఆ కాంగ్రెస్ అభ్యర్థి మిలన్ ప్రధాన్‌ను 2007 నాటి ఓ పాత హత్య కేసులో పోలీసులు అరెస్ట్ చేయడం గమనార్హం. తృణమూల్ కాంగ్రెస్‌లో తలెత్తిన చీలిక కారణంగా ఎన్నికల సంఘం పార్టీ పేరును, గుర్తును తాత్కాలికంగా స్తంభింపజేసింది. మమత వర్గానికి “మమత ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్” పేరుతో “ఫుట్‌బాల్ ప్లేయర్” గుర్తును, ప్రత్యర్థి వర్గానికి “డెమోక్రటిక్ తృణమూల్ కాంగ్రెస్” పేరుతో “ఎన్వలప్ కవరు” గుర్తును కేటాయించింది. కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయాన్ని సవాలు చేస్తూ మమత బెనర్జీ ఇప్పటికే సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పరిణామాల మధ్య బెంగాల్ ఉప ఎన్నికలు సర్వత్రా ఉత్కంఠ రేపుతున్నాయి.

# తెలుగు సినిమాను చెన్నై నుంచి హైదరాబాద్‌కు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిన గొప్ప నటుడు అక్కినేని నాగేశ్వరరావు

### -ఎన్టిఆర్ తో పాటు తెలుగు సినిమాకి మూల స్తంభంగా నిలిచిన ఏఎన్ఆర్

### -ఏఎన్ఆర్ ను పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మ విభూషణ్ అవార్డులతో సత్కరించిన భారత ప్రభుత్వం

### -నేడు ఆయన జయంతి

ఒక రైతు కుటుంబంలో పుట్టి, నాటకరంగం ద్వారా వెండితెర మీదకు వచ్చిన వ్యక్తి అక్కినేని నాగేశ్వరరావు. తెలుగు సినిమా తొలినాళ్ళ అగ్రనాయకులలో ఆయన ఒకడు. తెలుగు నటుడిగా, నిర్మాతగా, మనిషిగా, సంఘజీవిగా కూడా అక్కినేని తనవంతు కృషి చేశాడు. సుమారు 255 చిత్రాల్లో నటించాడు. నాటకాలలో స్త్రీ పాత్రల ద్వారా ప్రాముఖ్యత పొందాడు. ధర్మపత్ని సినిమాతో అతడి సినీజీవితానికి తెరలేచింది. అప్పటినుండి రకరకాల తెలుగు, తమిళ సినిమాలలో 75 సంవత్సరాలకు పైగా నటించాడు. ఎన్టిఆర్ తో పాటు తెలుగు సినిమాకి మూల స్తంభంగా నిలిచారు. మూడు ఫిల్మ్ ఫేర్ తెలుగు అత్యుత్తమ నటుడు పురస్కారాలు అందుకున్నాడు. భారతీయ సినీరంగంలో చేసిన కృషికి దేశంలో పౌరులకిచ్చే రెండవ పెద్ద పురస్కారమైన పద్మ విభూషణ్ పురస్కారంతో పాటు భారత సినీరంగంలో జీవిత సాఫల్య పురస్కారమైన దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు పొందాడు. ఎన్టీరామారావుతో కలిసి 14 సినిమాల్లో నటించాడు. దాసరి నారాయణరావు ఎన్.టి రామారావు అక్కినేని నాగేశ్వరరావు తెలుగు సినిమాకు రెండు కళ్ళని వ్యాఖ్యానించాడు. ఈయన తెలుగు సినిమాను చెన్నై నుంచి హైదరాబాద్‌కు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించాడు. తెలుగు సినిమాలో అరుదైన నటుడిగా గుర్తింపు పొందాడు. వ్యక్తిగతంగా ఆయన నాస్తికుడు. అయినా ఎన్నో భక్తి సినిమాలలో నటించాడు. కొడుకు నాగార్జున, మనవడూ నాగచైతన్యతో కలిసి నటించిన మనం సినిమా ఆయన నటించిన చివరి చిత్రం. అక్కినేని 100వ జయంతి సందర్భంగా అక్కినేని స్మారక తపాలా స్టాంపు విడుదల చేశారు. అక్కినేని నాగేశ్వరరావు కృష్ణా జిల్లా గుడివాడ తాలూకా నందివాడ మండలం రామాపురంలో 1924 సెప్టెంబరు 20 న అక్కినేని వెంకటరత్నం, పున్నమ్మ దంపతులకు జన్మించాడు. చిన్ననాడే నాటకరంగం వైపు ఆకర్షితుడై అనేక నాటకాలలో స్త్రీ పాత్రలను ధరించాడు. అక్కినేనితో అన్నపూర్ణ వివాహం 1949 ఫిబ్రవరి 18న జరిగింది. ఆమె పశ్చిమగోదావరి జిల్లా దెందులూరులో 1933 ఆగస్టు 14న జన్మించింది. వారికి ఇద్దరు కొడుకులు, ముగ్గురు కుమార్తెలు, అక్కినేని వెంకట్, నాగార్జున, సత్యవతి, నాగ సుశీల, నాగ సరోజ. భార్య పేరుతో అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మించాడు. అన్నపూర్ణ స్టూడియోస్ బేనర్ ద్వారా, కుమారుడు అక్కినేని నాగార్జున, మనవళ్లు సుమంత్, అఖిల్ సహా పలువురు నటీనటుల్నీ, దర్శకుల్నీ పరిచయం చేశాడు. ఆయన భార్య అన్నపూర్ణ 2011 డిసెంబరు 28 న మరణించింది. ప్రముఖ చిత్రనిర్మాత ఘంటసాల బలరామయ్య విజయవాడ రైల్వే స్టేషన్లో అక్కినేనిని చూసాడు. ఆ తరువాత సినిమాలకు పరిచయం చేసాడు. చిన్నప్పటి నుండి నాటకాల మీద వున్న ఆసక్తి తోనే 1941 లో పి.పుల్లయ్య దర్శకత్వంలో వచ్చిన ధర్మపత్ని చిత్రం ద్వారా బాల నటుడిగా పరిచయమయ్యాడు. ఆ తర్వాత 1944 లో ఘంటసాల బలరామయ్య తెరకెక్కించిన సీతారామ జననం సినిమాలో పూర్తి స్థాయి కథానాయకుడిగా నటించాడు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో కలిపి 256 సినిమాల్లో నటించాడు. తెలుగు చలనచిత్ర రంగములో తన సహనటుడు నందమూరి తారక రామారావుతో కలిసి 14 నటించిన సినిమాలు ఆర్థికంగా విజయం పొందడమే గాక, అగ్రశ్రేణి నటుల కలయికకు నాంది వేసినారు. అతను అందుకున్నాడు – 1977 లో ఆంధ్ర విశ్వవి ద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్, కళాప్రపూర్ణ అవార్డు, 2011లో భారత ప్రభుత్వం నుండి పద్మవిభూషణ్, 1988లో భారత ప్రభుత్వం నుండి పద్మ భూషణ్, 1968లో భారత ప్రభుత్వం నుండి పద్మశ్రీ అవార్డులు పొందారు. 1980లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నుండి రఘుపతి వెంకయ్య నాయుడు అవార్డు, 1991లో భారత రాష్ట్రపతి ఆర్. వెంకట్రామన్ నుండి దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు స్వీకరించారు. 1996 లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నుండి ఎన్టీఆర్ జాతీయ పురస్కారం తో పాటు ఎన్నో అవార్డు లు పొందారు. మనిషిగా, సంఘజీవిగా కూడా అక్కినేని తనవంతు కృషి చేశాడు. గుడివాడలోని కళాశాలకు భూరి విరాళమిచ్చినందుకు ఆ కళాశాలక అక్కినేని నాగేశ్వరరావు పేరిట ఏఎన్ఆర్ కళాశాల అని నామకరణం పెట్టారు. తాను చదువుకోలేనందుకే పేదరికంలో ఉన్న ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉపకారవేతనాలు, విరాళాలు ఏర్పాటు చేశాడు. విరాళాల రూపంలోనే కాకుండా సమాజ నిర్మాణానికి తోడ్పడడానికి సుడిగుండాలు, మరో ప్రపంచం వంటి సందేశాత్మక చిత్రాలను ఆదుర్తి సుబ్బారావుతో చక్రవర్తి చిత్ర పతాకంపై నిర్మించాడు. అక్కినేని నాగేశ్వరరావు 91 సంవత్సరాల వయసులో 2014, జనవరి 22 న మరణించాడు. అర్థరాత్రి దాటాక ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది పడుతుండడంతో కుటుంబసభ్యులు 2.45 గంటల సమయంలో బంజారాహిల్స్ లోని కేర్ ఆసుపత్రికి తీసుకువెళ్ళారు. అక్కినేని నాగేశ్వరరావు మరణం తెలుగు సినిమాకు తీరని లోటని పేర్కొన్నారు. తపాలా శాఖ 19-09-2018 న పద్మవిభూషణ్ డా. అక్కినేని నాగేశ్వరరావు 95వ జయంతి సందర్భంగా ఒక ప్రత్యేక తపాలా కవర్ ను విడుదల చేసారు. 100వ జయంతి సందర్భంగా అక్కినేని స్మారక తపాలా స్టాంపును 2024, సెప్టెంబరు 20న హైదరాబాద్ డాక్ సదన్ లో విడుదల చేశారు. .

# స్థానిక ఎన్నికల్లో కూటమిదే విజయం.. 100 శాతం స్ట్రైక్ రేట్ ఖాయం: నాదెండ్ల మనోహర్

మొదటిపేజీ తరువాయి

జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇవాళ్టి నుంచి పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి రానున్నారని నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. రాజకీయాల్లో అనుభవమే అసలైన పాఠమని పేర్కొంటూ, జీవీఎంసీ పరిధిలో గతంలో గెలిచిన, రెండో స్థానంలో నిలిచిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కేవలం టికెట్ వస్తే సరిపోదని... ప్రజల అవసరాలు, స్థానిక సమస్యల పరిష్కారం కోసం కేడర్ నిరంతరం శ్రమించాలని నిర్దేశించారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఐక్యత వల్లే రాష్ట్రంలో పెట్టుబడిదారులకు కొండంత భరోసా లభించిందని, ఉత్తరాంధ్రకు వస్తున్న భారీ ప్రాజెక్టులే దీనికి నిదర్శనమని చెప్పారు. జనసేన పార్టీ ఎల్లప్పుడూ ప్రజల ప్రయోజనాల కోసమే పనిచేస్తుందని తెలిపారు

ప్రజాసీమ

# వినాయక మండపాల్లో ఘనంగా పూజలు

## అన్నదాన కార్యక్రమాలు ప్రారంభించిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

(ప్రజా సీమ)

వినుకొండ పట్టణంలో వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో, కన్నులపండువగా కొనసాగుతున్నాయి. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే శ్రీ జీవీ ఆంజనేయులు సందర్శించి వినాయక స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వివిధ మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు చీఫ్ విప్ జీవీ ఆంజనేయులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. వినాయక చవితి సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో మండపాలను సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ గణపయ్య ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు. కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పతకాలు బహూకరించిన ఎంపీడీవో టి. వీరభద్ర చారి

(ప్రజా సీమ)




కంభం లోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నందుగల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు ఫార్మేటివ్ అసెస్మెంట్ 2 పరీక్ష విభాగం నందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కంభం మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి. వీరభద్ర చారి స్వర్ణ, రజిత, కాంస్య పతకాలు ను బహుకరించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యలో మెరుగైన ప్రతిభను కనబరుచుటకు విద్యార్థులకు అనేక సాంస్కృతిక మరియు క్రీడా విభాగాలకు కూడా విద్యార్థులు కొంత సమయాన్ని కేటాయించడం ద్వారా వారిలోని సృజనాత్మకతకు మెరుగైన నైపుణ్యానికి అభివృద్ధి చేసుకోవడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతకన్న దోహదపడతాయని ప్రస్తుతం ఉన్న ఏఐ జనరేషన్ కాలానికి తగినట్టుగా విద్యార్థులను అన్ని విభాగాల్లోనూ విద్యాసంస్థలు ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాఠశాల అడ్మిన్ శేఖర్ మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.




# కోమటికుంట దగ్గర ఘోర రోడ్డు ప్రమాదంలో సురేష్ మృతి

(ప్రజా సీమ)




కంభం మండలంలోని కంభం గ్రామం అర్బన్ కాలనీ నివాసి సురేష్ మార్కాపురం జిల్లా మార్కాపురం ప్రాంతంలో కోమటికుంట దగ్గర లారీ ఢీ కొని అక్కడికక్కడే మృతి చెందాడు. సురేష్ గతంలో పార్టీలకతీతంగా వాలంటీర్ గా పనిచేశాడు. అన్ని రాజకీయ పార్టీల నేతలు ఇతనికి పరిచయం. ఇంకా డాన్స్ మాస్టర్ గా అందరికీ సుపరిచితుడు. సేవ్ షాప్ అనే ఒక ప్రైవేటు మల్టీ లెవెల్ కంపెనీలో ఒక చిన్న చిరుద్యోగిగా పనిచేస్తున్నాడు. అతనికి భార్య ఇద్దరు పిల్లలు. తల్లి తోపుడు బండి మీద పీసు మిఠాయి అమ్ముతుంటది. ఈ ఘోర విషాద సంఘటనతో కంభంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. స్థానికంగా అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు,అన్ని రాజకీయ పార్టీలకు సుపరిచితుడు సురేష్. మంచి స్నేహశీలి. మార్కాపురం ఏరియాఆసుపత్రిలోపోస్టుమార్టం నిర్వహించి అనంతరం సురేష్ మృతదేహాన్ని కంభం అర్బన్ కాలనీలోని అతని నివాసానికి తీసుకువచ్చారు. తదుపరి కార్యక్రమాలు నిర్వహిస్తారు.

# స్వచ్ఛతతోనే ఆరోగ్యకర సమాజం

(ప్రజా సీమ )

వినుకొండ పట్టణంలోని 30వ వార్డు సంజీవ్ గాంధీ నగర్‌లో నిర్వహించిన 'స్వచ్ఛాంధ్ర--స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వార్డు ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పరిశుభ్రమైన వాతావరణమే ఆరోగ్యకర సమాజానికి పునాది అని, ప్రతి ఒక్కరూ పారిశుధ్యంపై బాధ్యతగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను ప్రజలకు గుర్తుచేశారు. కార్యక్రమంలో నాయకులు, మున్సిపల్ అధికారులు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బాలికపై అత్యాచారం, సజీవ దహనం కేసులో .నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష

## సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ నచ్చికేత్ విశ్వనాథ్

కడప సెప్టెంబర్ 19 (ప్రజా సీమ):

బద్వేలు రూరల్ పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసులో, మైనర్ బాలికపై అత్యాచారం చేసి, పెట్రోల్ పోసి సజీవ దహనం చేసి హత్య చేసిన నిందితుడు జక్కల విగ్నేష్ అలియాస్ సాయి కి కడప పోక్సో కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధించడంపై కడప జిల్లా ఎస్పీ నచ్చికేత్ విశ్వనాథ్ అధికారులను సిబ్బందిని అభినందించారు. కడప పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 2024 అక్టోబర్ 19న నేరం జరుగగా అప్పుడు నిందితుడు జక్కల విగ్నేష్ అలియాస్ సాయి, వయస్సు 19 సంవత్సరాలు అని తెలిపారు,స్వస్థలం రామాంజనేయ నగర్, బద్వేలు టౌన్ కాగా, ప్రస్తుతం ఓంశాంతి నగర్, కడప సిటీలో నివాసం ఉంటున్నట్లు తెలిపారు. నిందితుడు ప్రేమ పేరుతో మైనర్ బాలికను నమ్మించి బద్వేలు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పి.పి. కుంట అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి అక్కడ బాలికపై అత్యాచారానికి పాల్పడి, అనంతరం పెట్రోల్ పోసి సజీవ దహనం చేసి హత్యకు పాల్పడ్డాడు. తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలిక మృతి చెందింది. కేసు దర్యాప్తు అధికారిగా వ్యవహరించిన అప్పటి బద్వేలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. నాగభూషణం సాంకేతిక ఆధారాలను సేకరించి, నేరం జరిగిన 30 గంటల్లోనే నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. సుమారు 60 మందికి పైగా సాక్షులను విచారించి, మైదుకూరు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ జి. రాజేంద్ర ప్రసాద్ పర్యవేక్షణలో కేసు దర్యాప్తును 90 రోజుల్లోనే సమర్థవంతంగా పూర్తి చేసి పకడ్బందీగా చార్జ్‌షీట్ దాఖలు చేశారు. అంతేకాకుండా కేసు విచారణ పూర్తయ్యే వరకు నిందితుడికి బెయిల్ రాకుండా చర్యలు తీసుకోవడంతో పాటు, సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరచి విచారణ త్వరితగతిన జరిగేలా చేయడంలో ప్రస్తుత బద్వేలు రూరల్ సీఐ ఎన్. కృష్ణయ్య ప్రధాన పాత్ర వహించినట్లు తెలిపారు. ఈ కేసును విచారించిన డప పోక్సో కోర్టు న్యాయమూర్తి ఎం.ఎ. సోమశేఖర్ భారతీయ నాగరిక సురక్షా సంహిత సెక్షన్ 258(2) ప్రకారం నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్షతో పాటు రూ.8,000 జరిమానా విధించారు. అలాగే బాధిత కుటుంబానికి రూ.5 లక్షలు చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ తీర్పు ఇచ్చినట్టు తెలిపారు.కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసి చార్జ్‌షీట్ దాఖలు చేసిన అప్పటి బద్వేలు రూరల్ సీఐ ఎం. నాగభూషణం, సాక్షులను సకాలంలో కోర్టుకు హాజరుపరచడంతో పాటు సాక్ష్యాలను సమర్థవంతంగా ప్రవేశపెట్టడంలో కీలక పాత్ర పోషించిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. వేణుగోపాల్, బద్వేలు రూరల్ ప్రస్తుత సీఐ ఎన్. కృష్ణయ్య, ఎస్ఐ కె. శ్రీకాంత్, కోర్టు మానిటరింగ్ ఏఎస్ఐ ఏ. నాగేంద్ర, పీసీ శ్రీనివాసులురెడ్డిలను జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు, నగదు రివార్డులు అందజేశారు. దర్యాప్తులోను, నిందితుడిని త్వరగా అరెస్టు చేయడంలోనూ దర్యాప్తు అధికారికి సహకరించిన అప్పటి అట్లూరు ఎస్ఐ బి. రామకృష్ణ, అప్పటి బద్వేలు రూరల్ ఎస్ఐ కె. శ్రీకాంత్, ఏఎస్ఐ ఆర్.వి. నరసింహారావు, పీసీ ఎన్. ప్రసన్నకుమార్‌లను ప్రత్యేకంగా అభినందించి రివార్డులు అందజేశారు. అలాగే సంఘటనా స్థలం నుంచి తీవ్ర కాలిన గాయాలతో ఉన్న బాధితురాలిని బద్వేలు ప్రభుత్వ ఆస్పత్రికి చేర్చి ఆమె ప్రాణాలు కాపాడేందుకు ప్రయత్నించిన అప్పటి బద్వేలు రూరల్ ఎస్ఐ కె. శ్రీకాంత్, ఆయన సిబ్బంది హెచ్‌సీ టి.వి.ఎన్. ప్రసాద్, పీసీ కె.సి. పీరయ్య, పీసీ యు. బ్రహ్మం, పీసీ ఎస్.ఎం.డి. రఫీ, పీసీ ఎస్.కె. ఖాజా హుస్సేన్, పీసీ కె. శ్రీనివాసులును కూడా ప్రత్యేకంగా అభినందించి రివార్డులు అందజేశారు.




ఈ కేసులో మంచి పనితీరు కనబరిచిన అధికారులు, సిబ్బంది వివరాలు ఇలా ఉన్నాయి: సీఐ ఎం. నాగభూషణం -- అప్పటి బద్వేలు రూరల్ సీఐ, దర్యాప్తు అధికారి; బద్వేలు రూరల్ సీఐ ఎన్. కృష్ణయ్య -- విచారణను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరిచారు; ఎస్ఐ 05 కె. శ్రీకాంత్ -- అప్పటి బద్వేలు రూరల్ ఎస్ఐ, రెస్క్యూ టీమ్ నాయకుడిగా వ్యవహరించి దర్యాప్తు అధికారికి సహకరించడంతో పాటు సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరిచారు; ఎస్ఐ రామకృష్ణ -- అప్పటి అట్లూరు ఎస్ఐ, నిందితుడి అరెస్టులో దర్యాప్తు అధికారికి సహకరించారు; ఏఎస్ఐ ఆర్.వి. నరసింహారావు -- కేసు ముసాయిదా, దర్యాప్తులో దర్యాప్తు అధికారికి సహకరించారు; ఏఎస్ఐ ఏ. నాగేంద్ర -- పోక్సో కోర్టు మానిటరింగ్ అధికారి; పీసీ ఎన్. ప్రసన్నకుమార్ -- కేసు ముసాయిదా తయారీలో దర్యాప్తు అధికారికి సహకరించారు; పీసీ శ్రీనివాసరెడ్డి -- కోర్టు కానిస్టేబుల్‌గా సాక్షులను హాజరుపరిచారు; హెచ్‌సీ టి.వి.ఎన్. ప్రసాద్ -- దర్యాప్తు అధికారికి సహకరించారు; పీసీ కె.సి. పీరయ్య -- బాధితురాలి రక్షణ చర్యల్లో పాల్గొని, నిందితుడి అరెస్టులో దర్యాప్తు అధికారికి సహకరించారు; పీసీ యు. బ్రహ్మం -- బాధితురాలి రక్షణ చర్యల్లో పాల్గొని, నిందితుడి అరెస్టులో దర్యాప్తు అధికారికి సహకరించారు; పీసీ ఎస్.ఎం.డి. రఫీ -- బాధితురాలి రక్షణ చర్యల్లో పాల్గొని, నిందితుడి అరెస్టులో దర్యాప్తు అధికారికి సహకరించారు; పీసీ ఎస్.కె. ఖాజా హుస్సేన్ -- బాధితురాలి రక్షణ చర్యల్లో పాల్గొని, నిందితుడి అరెస్టులో దర్యాప్తు అధికారికి సహకరించారు; పీసీ కె. శ్రీనివాసులు -- బాధితురాలి రక్షణ చర్యల్లో పాల్గొని, నిందితుడి అరెస్టులో దర్యాప్తు అధికారికి సహకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, మాట్లాడుతూ, "మహిళలు, బాలికలపై అఘాయిత్యాలకు పాల్పడే నిందితులపై పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటుంది. నేరం రుజువైతే చట్ట ప్రకారం కఠిన శిక్షలు తప్పవు. మహిళలు, బాలికల భద్రతకు పోలీసు శాఖ అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. నేరస్తులు ఎంతటి వారైనా చట్టం ముందు నిలబెట్టి శిక్ష పడేలా పకడ్బందీ దర్యాప్తు, సమర్థవంతమైన ప్రాసిక్యూషన్ కొనసాగుతుంది అని తెలిపారు.

# పిఠాపురంలో రెండు రోజులపాటు పర్యటన

పిఠాపురం

నియోజక వర్గంలో రూ. 1,500 కోట్ల అభివృద్ధి పనులకు

శ్రీకారం చుట్టనున్న ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్

పెద్ద ఎత్తున ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు రూ. 200 కోట్లతో పిఠాపురంలో

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ

రూ. 80 కోట్లతో గొల్లప్రోలు వాటర్ వర్క్స్

మృత్ పథకం ద్వారా పిఠాపురం మున్సిపాలిటీకి తాగునీరు

ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారులకు అధునాతన లైఫ్ జాకెట్లు, డ్రై ఫిష్ యూనిట్లు

స్వయం సహాయక సంఘాలకు రూ. 120 కోట్ల రుణాల అందజేత

89 మంది లబ్ధిదారులకు క్రమబద్ధీకరణ పట్టాల పంపిణీ

ప్రజలకు అందుబాటులోకి రానున్న "పీఠికాపుర వనం" ప్రారంభం

ఆధునీకరించిన నాగులాపల్లి సమగ్ర రక్షిత మంచినీటి సరఫరా పథకం

ప్రారంభోత్సవం

పిఠాపురం (ప్రజా సీమ )

నియోజకవర్గాన్ని దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఇచ్చిన మాట మేరకు ప్రతి అడుగు అభివృద్ధి వైపు వేస్తున్నారు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ . తన శాఖల పరిధిలోనే కాకుండా, ప్రభుత్వంలోని అన్ని శాఖల సహకారంతో నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నారు. దశాబ్దాలుగా ప్రజలకు అసాధ్యం అనుకున్న ఎన్నో అభివృద్ధి పనులను సుసాధ్యం చేస్తూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నారు. సార్వత్రిక ఎన్నికల విజయం అనంతరం తొలి అడుగులోనే కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు శ్రీకారం చుట్టారు. సోమవారం నుంచి రెండు రోజులపాటు పిఠాపురం నియోజకవర్గంలో పర్యటించనున్న ఉప ముఖ్యమంత్రివర్యులు, దాదాపు రూ. 1,500 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, తాగునీటి సదుపాయాలు, పర్యావరణ పరిరక్షణ, మత్స్యకారుల సంక్షేమం, మహిళా సాధికారత వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ పలు కీలక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు.

సోమవారం ఉప్పాడ కొత్తపల్లి, పిఠాపురం రూరల్ మండలాల పరిధిలోని దాదాపు 52 ఆవాసాలకు చెందిన 97 వేల మందికి పూర్తి స్థాయి అవసరాలకు తగిన విధంగా తాగునీటి సరఫరా చేసేందుకు వీలుగా పునరుద్ధరించిన నాగులాపల్లి సమగ్ర రక్షిత తాగునీటి పథకాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నారు. మూడు దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ పథకం ద్వారా చివరి గ్రామాలకు పూర్తి స్థాయి తాగునీరు అందడం లేదన్న విషయాన్ని గుర్తించి, రూ. 9.59 కోట్లతో శ్రీ పవన్ కళ్యాణ్ ఆధునీకరణ పనులు చేపట్టారు. దీనితోపాటు పిఠాపురం పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడంతో పాటు 50 శాతం గ్రీన్ కవర్ లక్ష్యాల్లో భాగంగా నిర్మించిన పీఠికాపురవనాన్ని ప్రారంభించనున్నారు. చెందుర్తి , తాటిపర్తి బీటీ రోడ్డు, సుందరీకరించిన ఎఫ్.కె. పాలెం మైసమ్మ చెరువులను కూడా శ్రీ పవన్ కళ్యాణ్ ఈ పర్యటనలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురా నున్నారు.

మంగళవారం నిర్వహించే బహిరంగ సభలో పిఠాపురం నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా వందల కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. అందులో రూ. 307 కోట్ల జల్ జీవన్ మిషన్, అమరజీవి జలధారల నిధులతో మల్టీ విలేజ్ స్కీం, రూ. 200 కోట్లతో పిఠాపురం అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, రూ. 80 కోట్ల ఏఐఐబీ నిధులతో గొల్లప్రోలు వాటర్ వర్క్స్, అమృత్ 2.0 నిధులతో పిఠాపురం మున్సిపాలిటీ వాటర్ వర్క్స్, మరో రూ. 100 కోట్ల సాస్కీ నిధులతో నిర్మించనున్న రోడ్లు, రూ. 118 కోట్ల విలువైన పిఠాపురం ప్రజల చిరకాల కోరిక రోడ్ ఓవర్ బ్రిడ్జి, రూ. 323 కోట్ల ఉప్పాడ తీర ప్రాంత రక్షణ గోడ, పిఠాపురం మల్టీ విలేజ్ స్కీం తాగునీటి పథకం, పిఠాపురం అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, గొల్లప్రోలు వాటర్ వర్క్స్ తదితర అభివృద్ధి పనులు ఉన్నాయి. వీటితోపాటు ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారుల జీవితాల్లో భద్రతతో కూడిన భరోసా నింపుతూ... అధునాతన లైఫ్ జాకెట్లు, డ్రై ఫిష్ యూనిట్లు, ఐస్ బాక్సులతో కూడిన మోటార్ సైకిళ్లను పంపిణీ చేయనున్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఊతమిచ్చేలా స్వయం సహాయక సంఘాలకు రూ. 120 కోట్ల రుణాలు సెర్ప్, మెప్మాల సహకారంతో అందజేయనున్నారు. 89 మంది లబ్ధిదారులకు క్రమబద్ధీకరణ పట్టాలు అందజేసి వారి భూ హక్కులకు భరోసా కల్పించనున్నారు. రెండు రోజుల పర్యటన ఆద్యంతం శ్రీ పవన్ కళ్యాణ్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వనున్నారు.



ప్రజాసీమ

# సమస్యల పరిష్కారమే లక్ష్యం.. డాక్టర్ నవీన్ కుమార్ భరోసా!

ఆటో డ్రైవర్లతో ముఖాముఖిగా సమస్యలపై ఆరా

పాత బస్టాండ్, కూరగాయల మార్కెట్‌లో పారిశుద్ధ్య సమస్యల పరిశీలన

ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి చర్యలు

**రాజంపేట (ప్రజా సీమ):**

రాజంపేట మున్సిపాలిటీ పరిధిలోని పాత బస్టాండ్ ఆటో స్టాండ్‌ను శనివారం టీడీపీ యువ నాయకులు డాక్టర్ డి. నవీన్ కుమార్ సందర్శించి ఆటో డ్రైవర్లతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆటోలను క్రమపద్ధతిలో వరుసలో నిలపడం, ఆటో స్టాండ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, కొన్ని ప్రాంతాల్లో మ్యాన్‌హోల్‌లకు మూతలు లేకపోవడం వంటి సమస్యలను డ్రైవర్లు డాక్టర్ నవీన్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారానికి మున్సిపల్ అధికారులతో మాట్లాడి, వీలైనంత త్వరగా తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అనంతరం పాత బస్టాండ్ సమీపంలోని కూరగాయల మార్కెట్‌ను కూడా డాక్టర్ నవీన్ కుమార్ సందర్శించారు. అక్కడ చిన్నచిన్న వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యాపారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మార్కెట్‌లో పరిశుభ్రతకు సంబంధించిన సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలు, ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారులు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని డాక్టర్ నవీన్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ టీడీపీ అధ్యక్షుడు రవి నాయుడు, మాజీ టౌన్ ప్రెసిడెంట్ సంజీవరావు, మాజీ మండలాధ్యక్షుడు వెంకటేశ్వర్లు నాయుడు, మైనార్టీ నాయకులు, ఇతర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.




# మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం

- టిఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యాసిన్

**వేంపల్లె ప్రజాసీమ:**



రాష్ట్రంలో వివిధ శాఖల్లో మొత్తం 892 పోస్టుల భర్తీకి ఏపిపిఎస్సీ వేర్వేరుగా నోటిఫికేషన్ జారీ చేసి, నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు చెప్పిందని, దీంతో చెప్పిన మాటను టిడిపి కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యాసిన్ వెల్లడించారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ విజనరి సిఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం దాదాపు 20 ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను భర్తీ చేస్తున్నట్లు అధికార వెబ్సైట్లో పొందుపరచడం, 163 గ్రూప్ ఒన్ నోటిఫికేషన్ కూడా ఉండడం శుభపరిణామం అన్నారు. అలాగే గరిష్ట వయోపరిమితి 34 నుంచి 44 ఏళ్లకు పెంచుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించడం ఎంతో కాలంగా ఉద్యోగ అవకాశాల కోసం ఎదురు చూస్తున్న యువతకు సువర్ణ అవకాశమని తెలిపారు. నిరుద్యోగ యువతకు గందరగోళం సృష్టించేందుకు వైసీపీ నేతలు అడుగు అడుగున కుట్రలు అడ్డంకులు సృష్టించినప్పటికీ కూటమి ప్రభుత్వం పారదర్శకంగా రిక్రూట్మెంట్ ప్రక్రియను ముందుకు తీసుకెళ్తుందని గుర్తు చేశారు. కడప జిల్లా నిరుద్యోగ యువత, విద్యార్థుల పక్షాన సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ బాబు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# డ్రీప్, స్ప్రింక్లర్లకు ప్రభుత్వం రాయితీ కల్పిస్తోంది

- భూమిలో తేమ ఆవిరి కాకుండా వీడ్ మ్యాట్ వేసుకోవాలి

- ఉద్యానవన అధికారి రాఘవేంద్రరెడ్డి

**వేంపల్లె ప్రజాసీమ:**

రాష్ట్ర ప్రభుత్వం డ్రీప్ లు, స్ప్రింక్లర్లకు రాయితీ కల్పిస్తోందని ఉద్యానవన అధికారి రాఘవేంద్రరెడ్డి వెల్లడించారు. శనివారం మండలంలోని అమ్మగారిపల్లి గ్రామంలోని అరటి, చీని, ఉల్లి పంటలను పరిశీలించారు. ఎల్ నినో ప్రభావ దృష్ట్యా ప్రస్తుతం నెలకొని ఉన్న వర్షాభావ పరిస్థితులపై రైతులతో కలిసి చర్చించారు. అనంతరం ఉద్యానవన పంటల్లో ఏర్పడిన నీటి ఎద్దడి పరిస్థితులను తట్టుకునేందుకు చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. చీని తోటల్లో మొదల దగ్గర వీడ్ మ్యాట్ ని వేసుకోవాలని సూచించారు. దీనివల్ల భూమిలో ఉన్న తేమ ఆవిరి కావడం తగ్గుతుందన్నారు. తద్వారా భూమిలో తేమ శాతం ఎక్కువ రోజులు నిల్వ ఉంటుందని, పాదుల్లో కలుపు మొక్కలు పెరగకుండా నివారిస్తుందని తెలిపారు. దీనికి ఉద్యానవన శాఖ ద్వారా 50 శాతం సబ్సిడీ కల్పిస్తోందన్నారు. బోర్లలో వచ్చే తక్కువ నీటిని ఫారంఫాడ్ ల్లో నింపుకొని తోటలకు వాడుకోవాలని, వీటికి రూ.90 వేలు రాయితీ అందిస్తున్నట్లు వెల్లడించారు. అంతేకాకుండా అమ్మగారిపల్లి గ్రామంలో నెలకొని ఉన్న నీటి ఎద్దడి పరిస్థితులను నివేదిక పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రాల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.




# గంగమ్మ చెంతకు చేరిన సాయి విద్యానికేతన్ విఘ్నేశ్వరుడు

- ముఖ్యఅతిథిగా హాజరైన ట్రాఫిక్ సిఐ చాంద్ బాషా

- శోభాయమానంగా సాగిన నిమజ్జనోత్సవం

- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు,ఉపాధ్యాయులు




**మదనపల్లె (ప్రజా సీమ) :**

పట్టణంలోని నీరుగట్టువారిపల్లి,చౌడేశ్వరి వీధిలోని శ్రీ సాయి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు ఏర్పాటు చేసిన గణేశుడు గంగమ్మ ఒడికి చేరుకున్నాడు.శనివారం వినాయకుడి నిమజ్జనోత్సవం పాఠశాల కరస్పాండెంట్ మోడెం శ్రీనివాస రావు ఆధ్వర్యంలో శోభాయమానంగా సాగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రాఫిక్ సిఐ చాంద్ బాషా హాజరయ్యారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సాయి విద్యానికేతన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడి ఆకృతి ఎంతగానో ఆకట్టుకుందన్నారు.విద్యార్థులు పూర్వీకులు అందించిన ఆచార సంప్రదాయాలను ఆచరించాలన్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు సంస్కృతి,సాంప్రదాయాలపై అవగాహన కల్పిస్తున్న సాయి విద్యానికేతన్ పాఠశాల యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు.విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి సన్మార్గంలో నడవాలని సూచించారు.అనంతరం కరస్పాండెంట్ శ్రీనివాసరావు మాట్లాడుతూ భారతదేశం సర్వమత సమ్మేళనమని,ఇక్కడి సంస్కృతి,సాంప్రదాయాలు ప్రపంచానికి ఆదర్శమన్నారు.భారతీయ పర్వదినాలు ఎంతో విశిష్టమైనవన్నారు.ముఖ్యయంగా వినాయక చవితి ఉత్సవాలను ప్రతి ఏడాది పాఠశాలలో ఎంతో వైభవంగా నిర్వహించుకోవడం ఆనవాయితీ అన్నారు.అదే స్ఫూర్తితో ఈ ఏడాది గణేష్ ఉత్సవాలను వైభవంగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.ఉట్టి కొట్టడానికి విద్యార్థినీ, విద్యార్థులు పోటీపడ్డారు .ఇందులో భాగంగా విద్యార్థులకు అన్నప్రసాద వితరణ చేశారు.అనంతరం నీరుగట్టువారిపల్లి పురవీధుల్లో విద్యార్థుల కేరింతలు,నృత్యాల నడుమ స్వామివారు ఊరేగింపుగా వెళ్లి సిటిఎం చెరువులో నిమజ్జనం వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రమ్య,ప్రధానో పాధ్యాయులు రెడ్డెప్ప,ఉపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి,మహబ జాబ్ బాషా,రఘు,మంజుల, చాముండేశ్వరి,గౌతమి,నౌజియా,పవిత్ర,లిఖిత,ప్రవల్లిక,పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక రంగంలో నూతన అవకాశాలపై విద్యార్థులు దృష్టి సారించాలి

- మిట్స్ వర్సిటీలో భారతీయ ఆర్థిక మార్కెట్లపై వర్క్‌షాప్

- హాజరైన సెబీ మార్కెట్ ట్రైనర్ డాక్టర్ జె.మూర్తి




**మదనపల్లె (ప్రజా సీమ) :**

మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ విభాగం వారు,సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్ (సీడీఎస్ఎల్) వారి సహకారంతో ఎం.బి ఏ విద్యార్థులకు భారతీయ ఆర్థిక మార్కెట్లపై అవగాహన మరియు అవకాశాలు అనే అంశంపై శనివారం వర్క్‌షాప్‌ను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్,సెక్యూరిటీస్ మార్కెట్ ట్రైనర్ డాక్టర్ జె.మూర్తి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ జె.మూర్తి మాట్లాడుతూ ఆర్థిక మార్కెట్లు దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకమైన భాగమని,ఆర్థిక వృద్ధికి అవసరమైన మూలధన సమీకరణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయన్నారు.భారతీయ ఆర్థిక మార్కెట్ల నిర్మాణం,వాటి పనితీరు,ఆర్థిక సంస్థల పాత్ర,అలాగే ఆర్థిక సేవల రంగంలో అందుబాటులో ఉన్న అవకాశాలపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవడం ఎంతో ముఖ్యమన్నారు.ప్రజల పొదుపులను పెట్టుబడులుగా మలచడంలో,దేశ ఆర్థిక వృద్ధికి అవసరమైన మూలధనాన్ని సమకూర్చడంలో ఆర్థిక మార్కెట్లు కీలకంగా పనిచేస్తాయన్నారు.పెట్టుబడి నిర్ణయాలు తీసుకునే ముందు మార్కెట్ పరిస్థితులు,పెట్టుబడి సాధనాల స్వభావం,వాటికి సంబంధించిన రిస్కులు,అందుబాటులో ఉన్న సమాచారాన్ని సమగ్రంగా పరిశీలించడం అవసరమన్నారు.ఆర్థిక మార్కెట్లపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో పెట్టుబడులు, బ్యాంకింగ్,ఫైనాన్స్,ఇన్వెస్ట్‌మెంట్ మరియు ఇతర ఆర్థిక సేవల రంగాల్లోని కెరీర్ అవకాశాలను సమర్థవంతంగా గుర్తించగలరని తెలిపారు.దేశంలో చోటుచేసుకుంటున్న ఆర్థిక మార్పులు,ఆర్థిక సేవల రంగంలో అభివృద్ధి చెందుతున్న నూతన అవకాశాలపై విద్యార్థులు నిరంతరం అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ డీన్ డాక్టర్ భాను శ్రీ రెడ్డి,డాక్టర్ ఎన్.గంగిశెట్టి,కో-ఆర్డినేటర్ డాక్టర్ ఈ.జ్ఞానప్రసూన,అసిస్టెంట్ ప్రొఫెసర్ బి.శ్రీకాంత్,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలతో బాలల భవిష్యత్తు అంధకారం

- బాలల రక్షణ కమిటీ సభ్యులు రఘుపతి నాయుడు వెల్లడి

- హాజరైన ఫోర్డ్ సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ

**మదనపల్లె (ప్రజా సీమ) :**




పట్టణంలోని లక్ష్మీ నగర్ నందు బాల్య వివాహాల వలన ఎదురయ్యే పరిణామాలు అదేవిధంగా సంపూర్ణంగా విద్యను పొందితే బాలికల భవిష్యత్తు ఎలా ఉంటుందని తెలిపే గోడపత్రికలను శనివారం వార్డు బాలల రక్షణ కమిటీ సభ్యులు రాగినేని రఘుపతి నాయుడు విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆడబిడ్డ సంపూర్ణంగా విద్యను అభ్యసించాలని, చదువుకొని తన కాళ్లపై తన నిలబడాలని, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ,ప్రభుత్వము పిల్లలకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తోందన్నారు.ఒక ఇంట్లో ఎంతమంది చదువుతున్నా అందరికీ తల్లికి వందనం పథకం అందిస్తోందని తెలిపారు.ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు వాళ్ల భవిష్యత్తును వాళ్లే తీర్చిదిద్దుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో ఫోర్డ్ సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ మాట్లాడుతూ సమాజంలో బాల్యవివాహాలు అధికమైపోతున్నాయని, దీనికి ముఖ్య కారణం పిల్లలు వాళ్ల భవిష్యత్తుపైన దృష్టి కేంద్రీకరించి లేకపోవడం అన్లైన్లు,సెల్ ఫోన్ లో ప్రభావం అధికంగా ఉందన్నారు.పిల్లలు తల్లిదండ్రులను సైతం లెక్క చేయకపోవడం,ఆకర్షణలకు లోనుకావడం మొదలగునవే ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయన్నారు. ఇవన్నీ తాత్కాలికాలు,జీవితాలను ఇవ్వలేవని గ్రహించవలసిన అవసరం ఉందన్నారు.సెల్ఫోన్లో భవిష్యత్తుకు అవసరమైన సేవలను మాత్రమే చూసుకుంటే పిల్లలు సాంకేతికంగా ముందుకు వెళ్లగలిగే అవకాశం ఉందని తెలిపారు.అన్ని గ్రామ కాలనీలలో విద్య యొక్క ప్రాధాన్యత పిల్లల్లో పెరగాలనే ఉద్దేశంతో ఇలాంటి పోస్టర్ల ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి నగర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు,ఫోర్డ్ సంస్థ సిబ్బంది ప్రభావతి,నరసింహా,విద్యార్థినీ,విద్యార్థులు, సీబీఓ సభ్యులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజాసీమ

# కృష్ణాజలాలు తాకిన వేళ పులకించిన మదనపల్లి వాసులు

## - చిప్పిలిలో వైభవంగా జలహారతి కార్యక్రమం

## - హాజరైన కూటమి పార్టీల అతిరథ మహారథులు





**మదనపల్లె (ప్రజా సీమ) :**

కరువు సీమకు కృష్ణా జలాలను తీసుకువచ్చి ప్రజలకు స్వాంతన కలిగించిన నేపథ్యంలో శనివారం చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వద్ద జలహారతి కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పాల్గొన్న జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్,మదనపల్లి ఇంచార్జి గంగారపు రాందాస్ చౌదరి,టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి,తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి,బీజేపి అగ్రనేత చల్లపల్లె నరసింహా రెడ్డి,ఏఎంసి ఛైర్మన్ జంగాల శివరామ్ రాయల్,టిడిపి రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ఎన్. సేతు,యల్లంపల్లి ప్రశాంత్,జనసేన రాయలసీమ కో-ఆర్డినేటర్ దారం అనిత,ఆర్టీసీ 1,2 డిపోల ఈయు గౌరవాధ్యక్షులు నాగూర్ వలి తదితరులు హాజరయ్యారు. ముందుగా చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ దగ్గర కృష్ణా జలాలకు స్వాగతం పలుకుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ బాబుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ హంద్రీ-నీవా జలాలతో ఈ ప్రాంతంలో సాగు,తాగునీటి సమస్యలు పరిష్కారమై రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. చెరువులు,కుంటలు నీటితో నిండితే భూగర్భ జలాలు పెరిగి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బండి ఆనంద్,డాక్టర్ అజ్మతుల్లా ఖాన్, భోజనం వెంకటనారాయణ,ఏఎంసి డైరెక్టర్లు గ్రానైట్ బాబు,గడ్డం లక్ష్మీపతి,టౌన్ ప్రెసిడెంట్ నాయని జగదీష్ బాబు,టౌన్ ఉపాధ్యక్షుడు పురం నగేష్,రూరల్ మండల ఉపాధ్యక్షులు సువరపు చంద్రశేఖర్,కుమార్,కోళ్లబైలు ఇంచార్జి రాజారెడ్డి,మూర్తి,జిల్లా జాయింట్ సెక్రెటరీ గజ్జల రెడ్డప్ప,టౌన్ సెక్రటరీలు నాగవేణి,పద్మావతి, మేకలచెరువు అర్జున,టౌన్ ప్రధాన కార్యదర్శి జవిలి మోహన కృష్ణ,గుమ్మిసెట్టి గోపాలకృష్ణ,జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్లిక,సరస్వతి, అంజలి,జనసేన, టీడీపీ,బీజేపీ నాయకులు,కార్యకర్తలు,రైతులు,ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని జలహారతి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వైభవంగా వినాయక చవితి ఉత్సవాలు

## - రూ.70 వేలతో గణేష్ లడ్డూను సొంతం చేసుకున్న సింగారెడ్డి వినోద్ రెడ్డి

**వేంపల్లె ప్రజాసీమ:**

స్థానికంగా గత ఆరు రోజులుగా వినాయక చవితి ఉత్సవాలను భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భజనలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తులు గణనాథున్ని భక్తిశ్రద్ధలతో కొలుస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో మండపాల వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటుండటంతో పండుగ సందడి నెలకొంది. ఉత్సవాల్లో భాగంగా గాండ్లవీధిలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద లడ్డూ వేలం నిర్వహించారు. ఈ వేలంలో సింగారెడ్డి వినోద్ రెడ్డి రూ. 70 వేలకు గణేష్ లడ్డూను దక్కించుకున్నారు. లడ్డూ వేలం కార్యక్రమం భక్తులు, స్థానికుల సమక్షంలో పోటాపోటీగా ఉత్సాహ భరితంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో సింగారెడ్డి జయరామిరెడ్డి, జయచంద్రరెడ్డి, జ్యోతిరెడ్డి, రమేష్ రెడ్డి, శివకృష్ణారెడ్డి(బుజ్జి), ఆదిత్య రెడ్డి, సాయికృష్ణారెడ్డి, జయశంకర్ రెడ్డి తదితర కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. లడ్డూ వేలంలో పాల్గొని గణేష్ స్వామి ప్రసాదాన్ని సొంతం చేసుకోవడం పట్ల కుటుంబ సభ్యులు, భక్తులు, స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. గణేష్ విగ్రహాలను భక్తులు ప్రత్యేక అలంకరణలతో ఊరేగింపుగా తీసుకెళ్లి నందిపల్లి సమీపంలోని చెరువు వద్ద నిమజ్జనాలు చేశారు. నిమజ్జనాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ టి.నరసింహులు తన సిబ్బందితో కలిసి



నిమజ్జనం జరిగే ప్రాంతంలో పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేసి ప్రశాంత వాతావరణంలో నిమజ్జనాలు జరిగేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులు ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహిస్తూ పోలీసులకు సహకరించాలని సీఐ పలువురు భక్తులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

# వేడుకగా అశోక్ సింఘాల్ శతజయంతి ఉత్సవాలు

## - హాజరైన వి.హెచ్.పి జిల్లా అధ్యక్షులు గట్టి రామ్మోహన్

## - అక్టోబర్ 4న కర్నూలులో విశిష్ట వ్యక్తుల సమావేశం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

అశోక్ సింఘాల్ జీ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని విశ్వ హిందూ పరిషత్ మదనపల్లి జిల్లా ఆధ్వర్యంలో శనివారం మదనపల్లిలో శతజయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ మదనపల్లి జిల్లా అధ్యక్షులు గట్టి రామ్మోహన్ మాట్లాడుతూ అశోక్ సింఘాల్ జీ తన జీవితాన్ని హిందూ సమాజ సేవకు అంకితం చేశారని,హిందూ సమాజాన్ని సంఘటితం చేయడంలో ధార్మిక మరియు సామాజిక చైతన్యాన్ని పెంపొందించడంలో,విశ్వ హిందూ పరిషత్ అభివృద్ధిలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. అశోక్ సింఘాల్ జీ సేవా జీవితం,సమాజం పట్ల ఆయన చూపిన నిబద్ధత,హిందూ ధర్మ పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషిని నేటి యువతకు,సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో శతజయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా కార్యదర్శి సోంపల్లి సురేష్ బాబు మాట్లాడుతూ అశోక్ సింఘాల్ జీ సేవా స్ఫూర్తిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు శతజయంతి సందర్భంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. శతజయంతి ఉత్సవాల్లో భాగంగా అక్టోబర్ 4,2026 ఆదివారం కర్నూలులో విశిష్ట వ్యక్తుల సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి మదనపల్లి పరిషత్ ప్రాంతంలోని అన్ని సామాజిక వర్గాలకు చెందిన కులపెద్దలు,ప్రముఖులు మరియు ప్రతినిధులకు విశ్వ హిందూ పరిషత్ తరఫున ప్రత్యేక ఆహ్వాన పత్రికలను అందించనున్నట్లు పేర్కొన్నారు. మదనపల్లి పరిషత్ ప్రాంతంలోని అన్ని సామాజిక వర్గాల కులపెద్దలు మరియు ప్రముఖులు



విశ్వ హిందూ పరిషత్ ఆహ్వానం మేరకు కర్నూలులో జరిగే విశిష్ట వ్యక్తుల సమావేశానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. సమాజంలోని వివిధ వర్గాల ప్రముఖులు ఈ సమావేశంలో పాల్గొని తమ సూచనలు,సహకారాన్ని అందించాలని,అశోక్ సింఘాల్ జీ సేవా స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సహకరించాలని విశ్వ హిందూ పరిషత్ విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధ్యక్షులు సుధాకర్,ధర్మయాత్ర మహాసంఘ్ జిల్లా ప్రముఖ్ బొమ్మల రెడ్డయ్య,నగర ప్రచార ప్రసార ప్రముఖ్ నవీన్ రెడ్డి,కోటకొండ చంద్రశేఖర్ ,కోటకొండ హరిత,టంగుటూరి మమత తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కే వ్యాలీలో గేట్ అవగాహన కార్యక్రమం

## - రెండు విడతల్లో 400 మందికి పైగా విద్యార్థుల హాజరు

## - గేట్ సన్నద్ధతపై నిపుణుల మార్గదర్శకత్వం

**వేంపల్లె ప్రజాసీమ:**




ఆర్జీయూకేటి పరిధిలోని ఆర్కే వ్యాలీ ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో ఉన్నత విద్య, పోటీ పరీక్షల విభాగం ఆధ్వర్యంలో గేట్-2027 సన్నద్ధతలో భాగంగా ఏసీఈ గేట్ అకాడమీ, హైదరాబాద్ నిర్వహించిన అవగాహన కార్యక్రమం శనివారం జరిగింది. రెండు విడతల్లో నిర్వహించిన కార్యక్రమానికి 400 మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. అకాడమీ నిర్వహించిన నమూనా పరీక్షకు 200 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ ప్రకాశ్ మాట్లాడుతూ గేట్ వంటి పోటీ పరీక్షలకు ముందస్తుగా, క్రమబద్ధంగా సిద్ధం కావాలని సూచించారు. పాఠ్యపుస్తకాలను సమగ్రంగా అధ్యయనం చేసి ప్రాథమిక పరిజ్ఞానాన్ని బలోపేతం చేసుకోవాలని తెలిపారు. గతేడాది ఆర్జీయూకేటీ విద్యార్థులు 160కు పైగా గేట్ ర్యాంకులు సాధించారని అకడమిక్స్ డీన్ శ్రీ రమేష్ కైలాష్ తెలిపారు. ఏసీఈ గేట్ అకాడమీ నిపుణులు మణి మోహన్ త్రినాథ్ గేట్ పరీక్షా విధానం, సన్నద్ధత, కెరీర్ అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎంపిక పరీక్షలో ప్రతిభ ఆధారంగా విద్యార్థులకు గణితం,

# స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర ఓ బృహత్తర కార్యక్రమం

## - అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి వెల్లడి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాలతో మదనపల్లెలోని జిల్లా పోలీసు కార్యాలయ పరిసరాల్లో శనివారం స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రిజర్వ్ ఇన్స్పెక్టర్ (వెల్ఫేర్) ఎం.రవికుమార్ పర్యవేక్షణలో పోలీసు సిబ్బంది అంతా ఏకమై శ్రమదానం చేసి,కార్యాలయం చుట్టూ చెత్త,ప్లాస్టిక్ వ్యర్థాలు,పిచ్చిమొక్కలను పూర్తిగా తొలగించారు. వర్షపు నీరు నిలిచి దోమలు వృద్ధి చెందకుండా గుంతలను మట్టితో పూడ్చివేసి,పరిసరాలను శుభ్రం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణతోపాటు ప్రజారోగ్యానికి మేలు చేసే సామాజిక కార్యక్రమాల్లోనూ తాము ఎల్లప్పుడూ ముందుంటామని పోలీసు శాఖ స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



# నీట్ లో శ్రీచైతన్య పూర్వ విద్యార్థిని సత్తా

## - కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి హర్షం

**వేంపల్లె ప్రజాసీమ:**

స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థిని చెర్లోపల్లి హర్షిత నీట్ -యూజీలో ప్రతిభ కనబరిచి వైద్య విద్యలో అడుగుపెట్టారు. ఇటీవల వెలువడిన నీట్ -యూజీలో 478 మార్కులు సాధించి అనంతపురం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించారు. పూర్వ విద్యార్థిని హర్షిత సాధించిన ఈ విజయం పట్ల శ్రీచైతన్య కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. కష్టపడి చదివి వైద్య విద్యలో సీటు సాధించడం పాఠశాలకు గర్వకారణం అన్నారు. అనంతరం విధ్యార్థినికీ బహుమతి ప్రదానం చేశారు. విజయాన్ని ప్రశంసిస్తూ భవిష్యత్ లో మరింత ఉన్నతస్థాయికి ఎదిగి మంచి వైద్యురాలిగా సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.




# ద్విచక్ర వాహనాలు డి ఇద్దరు మృతి!

**పుంగనూరు ప్రజాసీమ :**

నియోజకవర్గ పరిధిలోని చౌడేపల్లి మండలం పలమనేరు రహదారిలోని చిట్రెడ్డిపల్లి వద్ద శనివారం ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలు లోకి వెళ్తేచౌడేపల్లి కుమ్మరి వీధికి చెందిన వెంకటరమణా కుమారుడు మహేష్ కురపల్లికి చెందిన సంతోష్ ద్విచక్ర వాహనంలో ఎదురెదురుగా వస్తు ఒకరికొకరు ఢీకొనడంతో మృతి చెందారని మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయని, ప్రమాదం జరిగిన వెంటనే గమనించిన స్థానికులు క్షతగాత్రులను హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని తెలిపారు .పోలీసులు కేసు నమోదు చేశారు పూర్తి వివరాలు దర్యాప్తులో తెలియాల్సి ఉంది.



# ఆదివారం కలకడలో టీడీపీలోకి పలువురు జిలాని భాష ఆధ్వర్యంలో వైసీపీ కార్యకర్తల చేరిక ముహూర్తం ఫిక్స్.

**కలకడ ప్రజాసీమ :**



కలకడ మండలంలో రాజకీయ పరిణామాలు ఆసక్తికరంగా మారుతున్నాయి .వైఎస్సార్‌సీపీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నట్లు పత్రికా ప్రకటన. దండు జిలాని బాషా ఆధ్వర్యంలో చేరికలుకలకడ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ దండు జిలాని బాషా ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10:30 గంటలకు కలకడ ఆర్టీసీ బస్టాండ్‌లో చేరిక కార్యక్రమం నిర్వహించనున్నారు. పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సమక్షంలో దండు జిలాని బాషా టీడీపీలో చేరనున్నారు. ఆయనతో పాటు పలువురు వైసీపీ కార్యకర్తలు కూడా టీడీపీ తీర్థం పుచ్చుకోనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రాజకీయంగా చర్చనీయాంశం..ఒకే కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరుతుండటంతో కలకడ మండలంలో ఈ పరిణామం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. చేరిక కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నట్లు తెలిపారు.

# విద్యార్థుల దంత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

## కొలిమి వీధి 5వ వార్డు పాఠశాలలో ఉచిత దంత వైద్య శిబిరం

**రాజంపేట (ప్రజా సీమ):**

విద్యార్థినీ విద్యార్థులు చిన్ననాటి నుంచే దంత ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవాలని ప్రముఖ దంత వైద్యుడు, తెలుగుదేశం పార్టీ నాయకుడు, సీనియర్ లయన్ డాక్టర్ దగ్గుపాటి నవీన్ కుమార్ సూచించారు. రాజంపేట కొలిమి వీధిలోని 5వ వార్డు పాఠశాలలో విద్యార్థులకు శనివారం ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నవీన్ కుమార్ విద్యార్థుల దంతాలను పరీక్షించి, దంత సమస్యలపై వారికి అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులందరికీ టూత్‌పేస్ట్, బ్రష్‌లతో కూడిన దంత సంరక్షణ కిట్లను ఉచితంగా అందజేశారు. ప్రతిరోజూ సరైన పద్ధతిలో దంతాలను ఎలా శుభ్రం చేసుకోవాలి, దంతాల ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలి అనే విషయాలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మాట్లాడుతూ.. గతంలో కూడా రాజంపేటలోని పలు పాఠశాలల్లో లయన్ డాక్టర్ దగ్గుపాటి నవీన్ కుమార్ సహకారంతో విద్యార్థులకు ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. దంత సమస్యలు ఉన్న విద్యార్థులను గుర్తించి, అవసరమైన వారికి ఉచితంగా దంత శస్త్రచికిత్సలు సైతం నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ దంత వైద్య శిబిరంలో మండల విద్యాశాఖ అధికారులు నారాయణరావు, సుబ్బారాయుడు, అధ్యాపకులు సుబ్బారావు, నరసారెడ్డి, పద్మ, స్థానిక తెలుగుదేశం నాయకులు ఓలేటి హరి, ఆర్మాట్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.





# పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యానికి చిహ్నం

## - ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. దీప్తి

**వేంపల్లె ప్రజాసీమ:**

పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యకరమైన జీవితానికి చిహ్నమని ఆర్కేవ్యాలి ట్రిపుల్ ఐటీ ఎన్ఎస్ఎస్ విభాగం కోఆర్డినేటర్ డా. దీప్తి అన్నారు. శనివారం ట్రిపుల్ ఐటీ ఆట స్థలంలోని పిచ్చి మొక్కలు, చెత్త చెదారాన్ని శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పట్ల బాధ్యత కలిగి ఉండాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల మధ్య మంచి సత్సంబంధాలు ఏర్పడుతాయని డైరెక్టర్ ఆచార్య జీ.విజయ ప్రకాష్ వెల్లడించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ విద్యార్థులను అభినందించారు.



# సిద్ధవటంలో శుభ్రత పరిశుభ్రత,

## చెత్త నిల్వలు తొలగింపు

## డిప్యూటీ, ఎంపీడీవో, మెహతాబ్ యాస్మిన్

**సిద్ధవటం ప్రజా సీమ**

పారిశుధ్యం నిల్వలు జెసిబి యంత్రంతో తొలగింపు చేపట్టారు మండల కేంద్రమైన సిద్ధవటం, లోని, ఎగువ పేట, దిగువపేట గ్రామాలలో చెత్త నిల్వలు తొలగింపు చర్యలు చేపట్టామని డిప్యూటీ ఎంపీడీవో మెహతాబ్ యాస్మిన్ తెలిపారు ఈ సందర్భంగా ఆమె శనివారం మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర లో భాగంగా చెత్త నిల్వలు తొలగింపు చేపట్టి ఆ ప్రాంతంలో హరిత రాయబారుల చేత బ్లీచింగ్ పిచికారి చేయించామని ప్రతిరోజు గ్రామంలోకి వచ్చే గ్రీన్ అంబాసిడర్ వాహనంలో, చెత్త అందించాలని గ్రామాన్ని పరిశు భ్రంగా పెట్టుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మెహతాబ్ యాస్మిన్, పంచాయతీ కార్యదర్శి యాకూబ్, ఏఎంసీ డైరెక్టర్ మహబూబ్ బాషా (బాబీ) , పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు



# కృష్ణా జలాలకు జల హారతి పట్టిన మధుసూదన్ నాయుడు!

**పుంగనూరు ప్రజాసీమ :**

మండల పరిధిలోని ప్రసన్నయ్య గారి పల్లి సమీపంలోని అంధ్రినివా కాలువకు కృష్ణా జలాలు రావడంతో శనివారం పుంగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ తమ నాయకులు కార్యకర్తలతో కలిసి వెళ్లి జల హారతి పట్టారు. అలాగే పట్టణంలోని కొన్ని వార్డులలో పర్యటించి వార్డులో ప్రజల సమస్యలను తెలుసుకుని టిడిపి జెండాను ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో మధుసూదన్ రాయల్ ,సోమల సురేష్, ఎస్.కె రమణారెడ్డి, దేశ ప్రకాష్, సోమల శ్రీనివాసులు, మోపురి మోహన్, సుహేల్ భాష, ఇబ్రహీం, మోహన్ నాయుడు, బండ్లపల్లి బ్రదర్స్, ఆదినారాయణ ,సుబ్రహ్మణ్యం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# పిఠాపురం లో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం

**పిఠాపురం: (ప్రజా సీమ )**

లిటిల్ స్టార్స్ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దృష్టి కంటి హాస్పిటల్, కాకినాడ వారి సహకారంతో ఈ నెల 21వ తేదీ సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ట్రస్ట్ చైర్మన్ టి. కరుణ్ రాజు (కామేశ్వరరావు) తెలిపారు.పిఠాపురంలోని సూర్యరాయ విద్యానంద గ్రంథాలయం, పెట్రోల్ బంక్ ఎదురుగా సోమవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ శిబిరంలో అన్ని రకాల కంటి సమస్యలకు నిపుణులైన వైద్యులచే ఉచితంగా కంటి పరీక్షలు, వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. కంటి పరీక్షల అనంతరం ఆపరేషన్ అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయనున్నట్లు వెల్లడించారు.కంటి సంబంధిత సమస్యలు ఉన్నవారు, ముఖ్యంగా వృద్ధులు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ట్రస్ట్ నిర్వాహకులు కోరారు.శిబిరానికి హాజరయ్యే వారు తప్పనిసరిగా ఆధార్ కార్డు మరియు ఫోన్ నంబర్ వెంట తీసుకురావాలని సూచించారు.పిఠాపురం పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని లిటిల్ స్టార్స్ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ కోరింది.




# పవన్ పిఠాపురం పర్యటనకు జనసేన భారీ సన్నాహాలు!

## 21, 22 తేదీల్లో పిఠాపురంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటన

## 22న భారీ బహిరంగ సభ.. పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తున్న- ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

**పిఠాపురం : (ప్రజా సీమ )**

ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ ఈ నెల 21, 22 తేదీల్లో పిఠాపురం నియోజకవర్గంలో పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లు, పార్టీ శ్రేణుల సమన్వయంపై కాకినాడ ఎంపీ క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి పిఠాపురం నియోజకవర్గానికి చెందిన జనసేన నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు హాజరయ్యారు.పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరగనున్నట్లు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ నెల 22న పిఠాపురంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు ప్రజలు, జనసేన పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చేలా ప్రతి గ్రామం నుంచి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.పవన్ కళ్యాణ్ పర్యటనను విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు సమష్టిగా పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, కౌడా చైర్మన్ తలాటం సత్య, గోదావరి ఈస్ట్రన్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్, జనసేన పార్టీ మహిళా నాయకురాలు డా. బుర్రా దివ్యరాజ్‌తో పాటు నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆధ్యాత్మిక వాతావరణంలో అయ్యప్పస్వామి పటం పూజ

## - హాజరైన తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

పట్టణంలోని బుగ్గకాలువ సమీపంలో శనివారం టీడీపీ తెలుగు యువత నాయకులు మహబూబ్ ఖాన్,చందు జాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పటం పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు పాల్గొని అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని,సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.అయ్యప్ప నామస్మరణం పూజ ప్రాంగణం మార్మోగింది.అయ్యప్ప స్వాములు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు.ఈ కార్యక్రమంలో యాళగిరి దొరస్వామి నాయుడు,తవలం నెల్లమల్లేశ్వర స్వామి టెంపుల్ చైర్మన్ మెహన్,శంకర,రాజు,ప్రవీణ్ రాయల్,అనిల్,గణి, గోవర్ధన్,హర్ష టీడీపీ తెలుగు యువత నాయకులు,కార్యకర్తలు,అయ్యప్ప స్వామిభక్తులు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.





# వినాయకుడి లడ్డూ రూ.లక్షకు కైవసం

## మాసపల్లి హరిప్రసాద్, మహేష్‌బాబుకు దక్కిన అదృష్టం

**నందలూరు (ప్రజా సీమ):**

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా గొల్లపల్లి గ్రామంలో నిర్వహించిన వినాయకుడి లడ్డూ వేలంపాటలో మాసపల్లి కుటుంబ సభ్యులు రూ.1,00,000కు లడ్డూను కైవసం చేసుకున్నారు. డీసీసీ బ్యాంక్ మేనేజర్ మాసపల్లి వెంకటరమణ కుమారులు, సోదరులైన మాసపల్లి హరిప్రసాద్, మాసపల్లి మహేష్‌బాబు వేలంపాటలో పాల్గొని ఈ లడ్డూను దక్కించుకున్నారు. అనంతరం కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న మాసపల్లి విజయ్‌కుమార్ చేతుల మీదుగా వినాయకుడి లడ్డూను భక్తిశ్రద్ధలతో స్వీకరించి ఇంటికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మాసపల్లి సుబ్బరాయుడు, మాసపల్లి అరుణ మాట్లాడుతూ వినాయకుడి ఆశీస్సులతో మాసపల్లి కుటుంబ సభ్యులందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అలాగే గొల్లపల్లి గ్రామ ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా, ఐశ్వర్యంతో జీవించాలని, గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ప్రార్థించినట్లు తెలిపారు. వేలంపాటలో పాల్గొని వినాయకుడి లడ్డూను కైవసం చేసుకున్న మాసపల్లి కుటుంబ సభ్యులను ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్థులు అభినందించారు.



# గిద్దలూరులో నీటి ఎద్దడికి శాశ్వత పరిష్కారమే లక్ష్యం

## అధికారులతో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి కీలక సమావేశం

**: (ప్రజా సీమ )**

గిద్దలూరు పట్టణంలో నెలకొన్న తీవ్ర నీటి ఎద్దడి సమస్యకు తక్షణ పరిష్కారం చూపేందుకు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు, టీడీపీ పట్టణ నాయకులు పాల్గొన్నారు.పట్టణు గుర్తైన బోర్ల వివరాలను ఎమ్మెల్యే అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు తాగునీటి ద్వారా నీటి సరఫరాను పెంచాలని, ఎండిపోయిన, మరమ్మతులకు గురైన బోర్లను గుర్తించి వీలైనంత త్వరగా మరమ్మతులు చేపట్టాలని సూచించారు. పట్టణ ప్రజల నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించడమే లక్ష్యమని, ఇందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి స్పష్టం చేశారు.



# ఆర్కే వ్యాలీలో గేట్ అవగాహన కార్యక్రమం

**- రెండు విడతల్లో 400 మందికి పైగా విద్యార్థుల హాజరు**

**- గేట్ సన్నద్ధతపై నిపుణుల మార్గదర్శకత్వం**

వేంపల్లె ప్రజాసీమ:

ఆర్జీయూకేటి పరిధిలోని ఆర్కే వ్యాలీ ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో ఉన్నత విద్య, పోటీ పరీక్షల విభాగం ఆధ్వర్యంలో గేట్–2027 సన్నద్ధతలో భాగంగా ఏసీఈ గేట్ అకాడమీ, హైదరాబాద్ నిర్వహించిన అవగాహన కార్యక్రమం శనివారం జరిగింది. రెండు విడతల్లో నిర్వహించిన కార్యక్రమానికి 400 మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. అకాడమీ నిర్వహించిన నమూనా పరీక్షకు 200 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ ప్రకాశ్ మాట్లాడుతూ గేట్ వంటి పోటీ పరీక్షలకు ముందస్తుగా, క్రమబద్ధంగా సిద్ధం కావాలని సూచించారు. పాఠ్యపుస్తకాలను సమగ్రంగా అధ్యయనం చేసి ప్రాథమిక పరిజ్ఞానాన్ని బలోపేతం చేసుకోవాలని తెలిపారు. గతేడాది ఆర్జీయూకేటీ విద్యార్థులు 160కు పైగా గేట్ ర్యాంకులు సాధించారని అకడమిక్స్ డీన్ శ్రీ రమేష్ కైలాష్ తెలిపారు. ఏసీఈ గేట్ అకాడమీ నిపుణులు మణి మోహన్ త్రినాథ్ గేట్ పరీక్షా విధానం, సన్నద్ధత, కెరీర్ అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎంపిక పరీక్షల్లో ప్రతిభ ఆధారంగా విద్యార్థులకు గణితం, సాధారణ సామర్థ్యానికి సంబంధించిన అభ్యసన వనరులు, ఉచిత వీడియో




పాఠాలు, నమూనా పరీక్షల సౌకర్యం అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సమన్వయకర్త కోటేశ్వరి, డీన్ డా. బి. కొండా రెడ్డి, సీఎస్ఈ విభాగాధిపతి డా. సి. రత్న కుమారి, హెచ్ఈసీ సమన్వయకర్త డా. ఎం. భాస్కరయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

# స్మశానాన్నీ వదలని కబ్జాదారులు!

**పిఠాపురంలో భూకబ్జాలపై అధికారుల నిర్లక్ష్యం.. ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ దృష్టి సారించాలని సీపీఐ, ప్రజా సంఘాల డిమాండ్**

పిఠాపురం: (ప్రజా సీమ )

పిఠాపురంలో భూకబ్జాల ఆరోపణలపై అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ సీపీఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం పిఠాపురం మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ప్రభుత్వ భూములు, స్మశాన వాటికలకు సంబంధించిన స్థలాలను సైతం అక్రమంగా ఆక్రమిస్తున్నారంటూ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.
అగ్రహారం కాంపౌండ్ వాల్ సమీపంలోని సర్వే నంబర్లు 153/4, 157/11లోని భూములపై ఇప్పటికే మండల, జిల్లా స్థాయి సర్వేలు జరిగినప్పటికీ, తుది నిర్ధారణకు ముందే నిర్మాణాలు చేపడుతున్నారని నిరసనకారులు ఆరోపించారు. కబ్జాలను అరికట్టడంలో అధికార యంత్రాంగం విఫలమైందని వారు విమర్శించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు రామకృష్ణ, దళిత నాయకులు రాజాల నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ.. అగ్రహారం సీఎంసీ వెనుక ఉన్న సదరు భూమిపై జిల్లా సర్వే నిర్వహించిన అనంతరం, అక్కడ ఉన్న తుప్పలను తొలగించిన తర్వాత మరోసారి సర్వే చేసి భూమి హద్దులను నిర్ధారిస్తామని అధికారులు ఎండార్స్‌మెంట్ ఇచ్చారని తెలిపారు. అయితే ఆ ప్రక్రియ పూర్తికాకముందే ప్రభుత్వ భూమిలో అక్రమంగా కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టడం దారుణమని మండిపడ్డారు. ఈ వ్యవహారంపై పాడా పీడీ, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్‌కు ఫిర్యాదులు చేసినప్పటికీ సమస్య



పరిష్కారం కాలేదని వారు ఆరోపించారు. అధికారులు ఒకరిపై ఒకరు బాధ్యతలు నెట్టుకుంటూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. డ్రోన్ కెమెరాలతో సర్వే నిర్వహిస్తామని పీడీ హామీ ఇచ్చినప్పటికీ, ఆ హామీ అమలుపై స్పష్టత లేదని అన్నారు. ఈ నెల 21, 22 తేదీల్లో పిఠాపురం పర్యటనకు రానున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భూకబ్జాల ఆరోపణలపై ప్రత్యేకంగా దృష్టి సారించి, సమగ్ర విచారణ జరిపించి ప్రభుత్వ భూములను కాపాడాలని సీపీఐ, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఏసుదాసు, కండవల్లి మారేష్, ఏడికి నల్లబాబు, కే. రమణ తదితరులతో పాటు రిక్షా కార్మికులు పాల్గొన్నారు.

# న్యాయవాదులకు రక్షణ చట్టం చేసి అమలు చేయాలి

**బార్ అసోసియేషన్ అధ్యక్షులు- పడాల రవి**





పిఠాపురం: (ప్రజా సీమ )

న్యాయవాదులకు రక్షణ చట్టం చేసి అమలు చేయాలని ది .పిఠాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు పడాల రవి కోరారు. శనివారం స్థానిక 12 వ అదనపు జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ హాల్లో జరిగిన ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్( ఐలు) పిఠాపురం యూనిట్ 2 వ మహాసభ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహాసభ పలు తీర్మానాలను ఆమోదించింది. వీటిలో పిఠాపురంలో నూతనంగా నిర్మించిన కోర్టు భవనాలకు లిఫ్ట్ సౌకర్యం లేకపోవడంతో వృద్ధులు వికలాంగులు ఇబ్బందులు పడుతున్నారని కావున తక్షణం లిఫ్ట్ సౌకర్యం కల్పించాలని, పిఠాపురంలో సబ్ జైల్ నిర్మాణం చేపట్టాలని, లోక్ అదాలత్ల ద్వారా కేసులు రాజి, రాజి చేసుకున్న ప్రజలకు కట్టిన కోర్ట్ ఫీజు త్వరగా వెనక్కి ఇవ్వాలని, న్యాయవాదులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, జూనియర్ న్యాయవాదులకు స్టై పండు మంజూరు చేయాలని , రాష్ట్రంలో ఆన్లైన్ ఈ ఫైలింగ్ విధానం, నూతన చట్టాలపై న్యాయవాదులకు శిక్షణ ఇచ్చేందుకు రాష్ట్రస్థాయిలో అకాడమీ ఏర్పాటు చేయాలని తదితర తీర్మానాలను మహాసభ ఆమోదించింది. ఈ మహాసభలో గత మూడు ఏళ్లలో ఐలు న్యాయవాద రంగంలో చేసిన కృషిని సమీక్షించుకుని భవిష్యత్తు కర్తవ్యాలు అమలు కోసం అమలు కోసం ఈ మహాసభలు ఉపయోగపడతాయని బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కే నూకరాజు తెలిపారు . రానున్న కాలంలో ఐలు ఆధ్వర్యంలో న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మహమ్మద్ ఇక్బాల్ పిలుపునిచ్చారు. ఈనెల 26న కాకినాడలో జరిగే జిల్లా సభలను కూడా విజయవంతం చేయాలని కోరారు. అనంతరం నూతన కమిటీ ఎన్నిక జరిగింది . ఐలు నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా పడాల రవి, పార్థసారథి, అధ్యక్షులుగా రావుల రమణారావు, ప్రధాన కార్యదర్శిగా గుదిమెళ్ళ శ్రీ భాస్కరాచార్యులు ఉపాధ్యక్షులుగా సిహెచ్ .ఎస్ .వి .ఎస్ .వి .ప్రసాద్ శర్మ, బి .ఏ .కె. ఈశ్వర్ బాబు, గౌతు రాజా, కార్యదర్శులుగా రావుల రమేష్, మాగాపు బుజ్జి, బో నం వెంకటలక్ష్మి, కోశాధికారిగా సర్ రమేష్ బాబు, కమిటీ సభ్యులుగా ఎన్ కృష్ణ వీణ, వై శ్రీను, కొల్లం రాజశేఖర్, పిల్లి రవికుమార్, ఇం జరపు లక్ష్మి, గంగాభవాని, జీ దుర్గాదేవి, అల్లాడ గీత, స్వరూప్, జి రేగన్ రాజు, మొగలి సుబ్బారావు, పితాని వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్ని కావడం జరిగింది. మహాసభలో ఐలు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు కే నాగజ్యోతి, రాష్ట్ర కమిటీ సభ్యులు ఏకేఎన్ మల్లేశ్వరరావు, జిల్లా కోర్టు ఏపీపీ బి . లక్ష్మణ దొర ,పిఠాపురం బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎస్ ఎం అలీ, ట్రెజరర్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు .

# స్వచ్ఛతతోనే ఆరోగ్యకర సమాజ నిర్మాణం

**చిన్నపిల్లల పార్కులో స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమం**

(ప్రజా సీమ )

రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెలా మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా చీరాల పట్టణంలోని చిన్నపిల్లల పార్కులో స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో చీరాల ఎమ్మెల్యే శ్రీ మద్దులూరి మాలకొండయ్య పాల్గొని పార్కు పరిసరాలను పరిశీలించారు. స్వచ్ఛత కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ పరిశుభ్రమైన పరిసరాలతోనే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలమని అన్నారు. స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదని, ప్రతి పౌరుడు తన బాధ్యతగా భావించాలని సూచించారు. ఇళ్లు, వీధులు, పార్కులు, బహిరంగ ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించడంతో పాటు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా నిర్దేశిత ప్రదేశాల్లోనే వేయాలని సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సమిష్టిగా కృషి చేస్తే స్వచ్ఛ చీరాల సాధ్యమవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# కొత్తపేట సంపత్‌నగర్‌లో ఘనంగా వినాయక చవితి వేడుకలు

(ప్రజా సీమ )

: కొత్తపేట సంపత్‌నగర్‌లోని రాములవారి వినాయక పందిరి వద్ద నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాల్లో చీరాల శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పందిరిలో ఏర్పాటు చేసిన వినాయక స్వామి ప్రతిమను ఎమ్మెల్యే దర్శించుకుని ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్యను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. హిందువులకు అత్యంత పవిత్రమైన పండుగల్లో వినాయక చవితి ఒకటని అన్నారు. భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వరుడిని ప్రార్థిస్తే ఆయన కటాక్షంతో ప్రజల సమస్యలు తొలగి, కుటుంబాల్లో సుఖశాంతులు నెలకొంటాయని పేర్కొన్నారు. వినాయక చవితి వేడుకలను ప్రజలంతా భక్తి, శ్రద్ధలతో, సోదరభావంతో నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఉత్సవ నిర్వాహకులు, భక్తులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యు .కొత్తపల్లి జనసేన కేడర్ సమస్యలను పరిష్కరించాలి

**పవన్ కళ్యాణ్ నేరుగా కేడర్ నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలి**

**మాజీ సర్పంచ్ సత్యశ్రీ, మాజీ ఎంపీటీసీ నూకరాజు విజ్ఞప్తి**

పిఠాపురం: (ప్రజా సీమ )



యు.కొత్తపల్లి మండలంలో జనసేన పార్టీ కోసం ఎన్నికలకు ముందు నుంచి కష్టపడి పనిచేసిన సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, జనసైనికుల సమస్యలను పార్టీ అధిష్టానం పరిష్కరించాలని మాజీ సర్పంచ్ కండెపల్లి సత్యశ్రీ, మాజీ ఎంపీటీసీ సభ్యుడు, సీనియర్ నాయకుడు కండెపల్లి నూకరాజు కోరారు. ఎన్నికలకు ముందు వైఎస్సార్‌సీపీకి రాజీనామా చేసి జనసేన పార్టీలో చేరి పిఠాపురం నియోజకవర్గంలో పార్టీ విజయానికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు ఎన్నికల అనంతరం తగిన ప్రాధాన్యత లభించడం లేదనే ఆవేదన ఉందన్నారు. మండల స్థాయిలో పార్టీ కోసం మొదటి నుంచి పనిచేసిన వారిని కలుపుకొని వెళ్లే విధానాన్ని బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. మాజీ సర్పంచ్ బిల్లుల సమస్యపై విచారణ చేయాలికొమరగిరి మాజీ సర్పంచ్ కండెపల్లి సత్యశ్రీ సర్పంచ్‌గా పనిచేసిన సమయంలో గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లుల విషయంలో ఇప్పటికీ అధికారుల కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని వారు తెలిపారు. పలుమార్లు అధికారులను కలిసినా సమస్య పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. మాజీ ప్రజాప్రతినిధి సమస్యకే పరిష్కారం లభించకపోతే సామాన్య ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎవరిని ఆశ్రయించాలనే ప్రశ్న తలెత్తుతోందన్నారు. ఈ అంశంపై సంబంధిత అధికారుల వాదనను కూడా తెలుసుకుని, నిబంధనల ప్రకారం విచారణ జరిపి సమస్యను పరిష్కరించాలని కోరారు. పంచాయతీ కార్యాలయ వ్యవహారంపై నిజనిర్ధారణ చేయాలికొమరగిరి గ్రామంలో నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రారంభించిన అనంతరం, అప్పటి సర్పంచ్‌తో పాటు పాలకవర్గం నూతన కార్యాలయంలోకి వెళ్లి విధులు ప్రారంభించేందుకు ప్రయత్నించిన సమయంలో అధికారులు కార్యాలయంలోకి వెళ్లకుండా అడ్డుకున్నారని సత్యశ్రీ, నూకరాజు ఆరోపించారు. ఈ వ్యవహారంలో ఎవరి ఆదేశాల మేరకు అలా జరిగిందో, సంబంధిత అధికారులు ఎవరో పూర్తి స్థాయిలో విచారణ చేసి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని వారు కోరారు. అయితే ఈ అంశంపై సంబంధిత అధికారుల వివరణను కూడా పరిగణనలోకి తీసుకుని నిబంధనల ప్రకారం నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ అధిష్టానం నుంచి స్పందన కోరుతున్నాంస్థానికంగా ఎదురవుతున్న సమస్యలను పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లేందుకు విజయవాడలోని జనసేన పార్టీ ప్రధాన కార్యాలయాన్ని రెండు, మూడు పర్యాయాలు సంప్రదించినప్పటికీ తమ సమస్యలకు పూర్తిస్థాయి పరిష్కారం లభించలేదని వారు తెలిపారు. పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్థానిక నాయకత్వం ద్వారా మాత్రమే కాకుండా యు.కొత్తపల్లి మండలంలోని సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, గ్రామస్థాయి నాయకులు, సాధారణ జనసైనికులతో నేరుగా మాట్లాడి వాస్తవ పరిస్థితులపై ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో పార్టీ కోసం ఎవరు ఎంత కష్టపడ్డారు, ఎన్నికల అనంతరం కార్యకర్తలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు, పార్టీలో అందరినీ కలుపుకొని వెళ్తున్నారా, ప్రజా సమస్యలపై నాయకులు అధికారులను ప్రశ్నిస్తున్నారా వంటి అంశాలపై నేరుగా కేడర్ నుంచి సమాచారం తీసుకుంటే వాస్తవ పరిస్థితి అధిష్టానానికి తెలుస్తుందని వారు అన్నారు. బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పించాలి
యు.కొత్తపల్లి మండలంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు అధిక సంఖ్యలో ఉన్నందున పార్టీ పదవులు, బాధ్యతల్లో బీసీ వర్గానికి తగిన ప్రాధాన్యత కల్పించాలని వారు కోరారు. మండలంలోని పార్టీ పరిస్థితిపై అధిష్టానం ప్రత్యేక సమీక్ష నిర్వహించాలని, సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, జనసైనికులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని, కేడర్ నుంచి వచ్చే ఫిర్యాదులను నిష్పక్షపాతంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. “ఎవరినీ తొలగించమని మేము కోరడం లేదు. మమ్మల్ని కూడా కలుపుకొని వెళ్లాలని మాత్రమే కోరుతున్నాం. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు గౌరవం, గుర్తింపు, ప్రజల కోసం పనిచేసే అవకాశం కల్పించాలి. సమస్య వచ్చినప్పుడు నాయకత్వం నుంచి అండగా నిలవాలి” అని వారు పేర్కొన్నారు. పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, కిందిస్థాయి కేడర్ సమస్యలు అధిష్టానం దృష్టికి చేరడమే తమ ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు.

# పాల్తేరులో రైతులకు యూరియా పంపిణీ

**పిఏసిఎస్ ఛైర్మన్ దేవవరపు రాజుబాబు**

(ప్రజా సీమ )

మండలంలోని పాల్తేరులో శనివారం పాయకరావుపేట పిఏసిఎస్ ఛైర్మన్ దేవవరపు రాజుబాబు రైతులకు యూరియా బస్తాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ రాజుబాబు మాట్లాడుతూ... రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా జిల్లాలోని రైతాంగానికి సాగునీరు అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కిందని తెలిపారు. ప్రభుత్వం అందజేసిన యూరియాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాజుబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్తేరు తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొంకిపూడి రమేష్, ఎంపీటీసీ మాకినీడి చిట్టిబాబు, కడింపల్లి కన్నారావు, మాకినీడి సత్తిబాబు, రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మైపాడు బీచ్‌లో స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమం

**పరిశుభ్రతతోనే పర్యాటక ప్రాంతాల అభివృద్ధి.. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**

(ప్రజా సీమ )

స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూచనల మేరకు ఇందుకూరుపేట మండలంలోని, సందర్శకులకు పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మైపాడు బీచ్ వంటి పర్యాటక ప్రాంతాలను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. బీచ్ పరిసరాల్లో చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా నిర్దేశిత ప్రదేశాల్లోనే వేయాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రజలు, సందర్శకులు సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాసీమ

# మాదకద్రవ్యాల మాయలో పడితే భవిష్యత్తు నాశనం

**యువత అప్రమత్తంగా ఉండాలి.. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి**

**శ్రీ సాధన డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన**

(ప్రజా సీమ )

మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటేనే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలమని పోలీసు అధికారులు పేర్కొన్నారు. స్థానిక శ్రీ సాధన డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ పర్యవేక్షణలో మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు జిల్లాల ఈగల్ బృందం ఇన్‌స్పెక్టర్ జి. దేవుళ్లు, మార్కాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అల్తాఫ్ హుస్సేన్, ఎస్ఐ విశ్వనాథరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక నష్టాలను వివరించారు. ఈగల్ బృందం ఇన్‌స్పెక్టర్ జి. దేవుళ్లు మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు బానిస కావడం వల్ల విద్యార్థుల చదువు, ఆరోగ్యం, భవిష్యత్తు తీవ్రంగా దెబ్బతినడంతో పాటు కుటుంబ సంబంధాలపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ తమ భవిష్యత్తుపై దృష్టి సారించాలని సూచించారు. మాదకద్రవ్యాల నియంత్రణలో ఈగల్ బృందం నిర్వహించే ఐదు రకాల కార్యకలాపాల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులతో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తన ఆరోగ్యం, భవిష్యత్తు పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఒక వ్యక్తి మంచిగా ఉంటే కుటుంబం, కుటుంబం మంచిగా ఉంటే సమాజం కూడా ఆరోగ్యకరంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి. శ్రీధర్‌కుమార్, ఎస్‌పీసీ సమన్వయకర్త డాక్టర్ ఎం. శేషుకుమార్, శిక్షణ, ఉద్యోగ నియామకాల అధికారి కె.వి.ఎస్.ఆర్. పవన్‌కుమార్, అధ్యాపకులు, అధ్యాపకేతర





# డ్వామా ఇన్‌చార్జి పీడీగా వెంకటేశ్వరరావు బాధ్యతల స్వీకరణ

: (ప్రజా సీమ )

:



జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) ఇన్‌చార్జి ప్రాజెక్టు డైరెక్టర్‌గా శ్రీ ఎం. వెంకటేశ్వరరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ జోసఫ్ కుమార్ వ్యక్తిగత అవసరాల నిమిత్తం సెలవుపై వెళ్లడంతో ఆయన స్థానంలో వెంకటేశ్వరరావును ఇన్‌చార్జిగా నియమించారు. ఈ మేరకు శనివారం డ్వామా కార్యాలయంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. అనంతరం కార్యాలయ అధికారులు, సిబ్బందితో మాట్లాడి సంస్థ పరిధిలో కొనసాగుతున్న పనులు, పథకాల అమలు, ఉపాధి హామీ కార్యక్రమాల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. విధుల్లో భాగంగా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడానికి కృషి చేస్తానని వెంకటేశ్వరరావు తెలిపారు.

# విద్యుత్ వాహనాలు, డ్రోన్ సాంకేతికతపై శిక్షణ

(ప్రజా సీమ )

ప్రకాశం జిల్లా యువతకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు అందించేందుకు విద్యుత్ వాహనాలు, డ్రోన్ సాంకేతికతపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. రాజా బాబు తెలిపారు. గనుల శాఖ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సెంటూరియన్ విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో ఒంగోలులోని సంస్థ విద్యార్థులు, డిప్లొమా అభ్యర్థులు, చదువు మధ్యలో నిలిపివేసిన యువత, మహిళలు, నిరుద్యోగ యువతకు విద్యుత్ వాహనాల నిర్వహణ, డ్రోన్ నిర్వహణ, లోపాల గుర్తింపు, క్షేత్రస్థాయి వినియోగంపై ప్రాయోగిక శిక్షణ అందించనున్నారు. అర్హత కలిగిన యువత కింది లింక్ ద్వారా నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు. నమోదు: https://forms.gle/BK9eAXh35wakQvP39

# స్థానిక ఎన్నికలకు వైసీపీ సన్నద్ధం

**కణేకల్లులో సన్నాహక సమావేశం.. కార్యకర్తలకు దిశానిర్దేశం**

(ప్రజా సీమ )

రాయదుర్గం నియోజకవర్గంలోని కణేకల్లులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సమష్టిగా సిద్ధం కావాలని అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. రైతులు ఎదుర్కొంటున్న కరువు, సాగునీటి సమస్యలపై ప్రజల తరఫున పోరాటాలు చేయాలని సూచించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. కూటమి ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. పంటలు ఎండిపోతున్న పరిస్థితుల్లో రైతులకు అండగా నిలిచి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి ప్రతి కార్యకర్త సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో విజయం లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని కోరారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికీ అండగా ఉంటామని తెలిపారు. పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల విజయానికి అందరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. గమనిక:





# హెచ్‌ఐవీ/ఎయిడ్స్ అవగాహనకు 5 కిలోమీటర్ల పరుగు

(ప్రజా సీమ )

హెచ్‌ఐవీ/ఎయిడ్స్‌పై ప్రజల్లో, ముఖ్యంగా యువతలో అవగాహన కల్పించేందుకు సెప్టెంబర్ 22న ఉదయం 6 గంటలకు 5 కిలోమీటర్ల పరుగు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ అధికారి తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, క్రీడలు, రెడ్ రిబ్బన్ క్లబ్, ప్రకాశం జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగనుంది. 17 నుంచి 25 సంవత్సరాల వయస్సు గల యువతీ యువకులు పాల్గొనవచ్చు. ఆసక్తి ఉన్న వారు సెప్టెంబర్ 21 సాయంత్రం 4 గంటల్లోపు ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలి. వివరాలకు 9493554212 నంబర్‌ను సంప్రదించవచ్చు. పురుషులు, మహిళలకు ప్రత్యేకంగా బహుమతులు అందజేయనున్నారు. ఇరు విభాగాల్లో ప్రథమ బహుమతి రూ.10,000, ద్వితీయ బహుమతి రూ.7,000గా నిర్ణయించారు. యువత పెద్ద సంఖ్యలో పాల్గొని హెచ్‌ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన

NACO
National AIDS Control Organisation
India's Voice against AIDS
Ministry of Health & Family Welfare, Government of India
www.naco.gov.in

# పేదల ఆరోగ్యానికి చంద్రన్న భరోసా

**131 మందికి రూ.56.48 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ**

**24 నెలల్లో 3,500 కుటుంబాలకు రూ.21 కోట్లకు పైగా సాయం**

(ప్రజా సీమ )

ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్‌ఎఫ్) అండగా నిలుస్తోందని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. పేదల వైద్య అవసరాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మానవతా దృక్పథంతో ఆర్థిక సాయం అందిస్తున్నారని తెలిపారు. శుక్రవారం 131 మందికి రూ.56,48,356 విలువైన సీఎం ఆర్‌ఎఫ్ చెక్కులను రాష్ట్ర మైనారిటీ సంక్షేమ సంస్థ చైర్మన్ మహమ్మద్ ముస్తాక్ అహ్మద్‌తో కలిసి ఎమ్మెల్యే ఏలూరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టకాలంలో ఉన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి కుటుంబ సభ్యుడిలా అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. 24 నెలల్లో రూ.21 కోట్లకు పైగా సాయం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 24 నెలల్లో పర్చూరు నియోజకవర్గంలోని సుమారు 3,500 కుటుంబాలకు రూ.21 కోట్లకు పైగా సీఎంఆర్‌ఎఫ్ ద్వారా సాయం అందించామని ఏలూరి తెలిపారు. 2014--19 మధ్య సుమారు రూ.12 కోట్లు అందించగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.21 కోట్లకు పైగా సాయం అందించామని వివరించారు. రాజకీయాలకు అతీతంగా సాయం రైతులు, కూలీలు, పేదలకు ఎలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా అర్హత ఆధారంగా సీఎంఆర్‌ఎఫ్ సాయం అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఓటు, పార్టీతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సహాయం అందిస్తున్నామని చెప్పారు. సార్వత్రిక ఆరోగ్య పథకం దిశగా అడుగులు పేదల ఆరోగ్యానికి మరింత భరోసా కల్పించేందుకు సార్వత్రిక ఆరోగ్య



# పల్నాడు జిల్లా మెప్మా పీడీగా వెంకటేశ్వర్లు

(ప్రజా సీమ )

:పల్నాడు జిల్లా మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్‌గా వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. శనివారం ఆయన నూతన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు షేక్ అఖిల మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో మహిళా సంఘాలు, స్వయం సహాయక సంఘాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో సమన్వయంతో పనిచేయాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు మెప్మా



# చట్టాలపై అవగాహనతోనే గిరిజనులకు పూర్తి న్యాయం

**డోర్నాలలో నాల్సా నూతన మాడ్యూల్ న్యాయ అవగాహన సదస్సు**

(ప్రజా సీమ )

గిరిజనులు, బలహీన వర్గాల ప్రజలు తమ రాజ్యాంగ, చట్టబద్ధ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని మార్కాపురం జిఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మండల న్యాయ సేవాధికార కమిటీ జిల్లా, సెషన్స్ న్యాయమూర్తి వి. భవాని అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గిరిజన ప్రాంతాల్లో న్యాయ విజ్ఞానం పెంపొందించడం ద్వారా ప్రజలు తమ హక్కులను పరిరక్షించుకోవడంతో పాటు బాధ్యతలను కూడా తెలుసుకోవచ్చన్నారు. మహిళలు, పిల్లల రక్షణ చట్టాలు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం, ప్రమాద బాధితుల హక్కులు, బీమా తదితర అంశాలపై ఉచిత న్యాయ సహాయాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. చట్టం ముందు అందరూ సమానమే: ఎ. సత్యానంద్ ఒంగోలు ప్రధాన జిల్లా న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ ఎ. సత్యాదనే ఉద్దేశంతో న్యాయ సేవాధికార సంస్థల ద్వారా ఉరు. 18 ఏళ్లలోపు మినహాయింపు లభించదన్నారు. మారుమూల, గిరిజన ప్రాంతాలకు ఎచట్టాలపై అవగాహన కల్పిస్తున్నాయని తెలిపారు. ప్రమాదాల్లో గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించడం, ప్రమాన్ని న్యాయస్థానాల్లో తెలియజేయడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో నాల్సా గిరిజనుల హక్కుల పరిరక్షణ పథకం--2015, నాల్సా వయోవృద్ధుల న్యాయ సేవల పథకం--2016పై అవగాహన కల్పించారు. అటవీ, రెవెన్యూ, ఐటీడీఏ, వైద్య, విద్య, పోలీసు, స్త్రీ--శిశు సంక్షేమం, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను అధికారులు, న్యాయమూర్తులు సందర్శించారు. విద్యార్థులు, గిరిజన కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు






ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అదనపు జడ్జి ఎం. బాలాజీ నాయక్, సబ్ డివిజనల్ పోలీసు అధికారి యు. నాగరాజు, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకట శివరామిరెడ్డి, న్యాయమూర్తులు రామకృష్ణ, బి. దేవేంద్రరెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్యే అరవింద బాబుకు ఆహ్వానం

(ప్రజా సీమ )

:నరసరావుపేట చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన చైర్మన్, కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, ఆయన తనయుడు ఆదిత్య బాబును కమిటీ సభ్యులు ఆహ్వానించారు. శనివారం ఎమ్మెల్యేను, ఆదిత్య బాబును మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు జరిగే కార్యక్రమంలో నూతన చైర్మన్, కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో వ్యాపార, వాణిజ్య రంగాల ప్రతినిధులు, చాంబర్ కమిటీ సభ్యులు పాల్గొననున్నారు.



Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma